AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 154 | శుక్రవారం 26, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00



# బిఆర్ఎస్‌ను బొందపెట్టాల్సిందే..



- విధ్వంసం చేసిన తెలంగాణ పునర్నిర్మాణం మా లక్ష్యం
- ఆర్థిక దివాళా నుంచి గట్టెక్కించే ప్రయత్నం మాది
- అందుకోసం తాను మేస్త్రీ అవతారం ఎత్తుతా
- జీతాలు ఇవ్వలేని దుస్థితికి తెలంగాణను తెచ్చారు
- పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను బొందపెట్టాల్సిందే
- కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి కృషి చేయాలి
- కాంగ్రెస్ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో సిఎం రేవంత్

వివరాలు 2లో..



## మేము కట్టేవి వద్దన్నారు.. మరి మీరు చేస్తుందేంటి?

హైకోర్టు నూతన భవన నిర్మాణానికి కాంగ్రెస్ సర్కార్ స్థలం కేటాయించడంతో పాటు.. అందుకుకావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుండటంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.

వార్త 2లో



## పంచాయతీ ఎన్నికలు ఇప్పటికిప్పుడు నిర్వహించే పరిస్థితి లేదు

- తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి
- వేములవాడ రాజన్నను దర్శించుకున్న సీతక్క
- దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ

**వేములవాడ, అక్షిత ప్రతినిధి :**

సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వేములవాడ దేవస్థాన అభివృద్ధికి సంబంధించిన సమావేశం ఏర్పాటు చేస్తామని పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని మంత్రి కుటుంబ సభ్యులు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయ అతిథి గృహానికి చేరుకున్న మంత్రికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ పూల మొక్కలు బహూకరించి సాదర స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

వార్త 2లో



# పట్టభద్ర ఓటర్ల నమోదుపై గురి

## శ్రేణులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పార్టీలన్నీ సమాయత్తమవు తున్నాయి. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి తన పార్టీ కార్యకర్తలను అప్రమత్తం చేశారు. తన సందేశాన్ని వారికి అందించారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాలకు చెందిన మంత్రులు, కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు, శాసన సభ ఎన్నికల్లో పోటీ చేసిన పార్టీ అభ్యర్థులు, జిల్లా పార్టీ అధ్యక్షులకు రేవంత్ నోట్ పంపారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గంలో నూతన ఓటర్ల నమోదు గడువు ఫిబ్రవరి 6న ముగుస్తున్నందున కొత్త ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టాలని రేవంత్ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించే బాధ్యత మీరు తీసుకోవాలని రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అశ్రద్ధ చేయకుండా ఈ కార్యక్రమాన్ని విధిగా చేపట్టాలని రేవంత్ కోరారు. పల్లా రాజేశ్వర రెడ్డి రాజీనామాతో ఈ ఖాళీ ఏర్పడింది.

# తెలంగాణలో పోలీస్ రాజ్యం



- జీవన రెడ్డి ప్రోద్బలంతో కేసులు
- మీడియా సమావేశంలో కవిత విమర్శలు

వార్త 2లో



## తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా మహేందర్ రెడ్డి

మాజీ డిజిపి పేరును ఆమోదించిన గవర్నర్ తమిళసై సభ్యుల నియామకంతో ఇక ఉద్యోగాల భర్తీకి చర్యలు

వార్త 2లో



## గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీలు

కోదండరామ్, మీర్ అమీర్ అలీఖాన్ నియామకం

వార్త 2లో

# తెలంగాణ ప్రగతే మా విజన్

- స్థిరాస్థి రంగం అభివృవ్వికి ప్రోత్సాహం
- ఐటి,పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ప్రగతే మా విజన్ అని ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హోటల్ ఐటిసి కాకతీయలో సిఐఐ తెలంగాణ ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ సదస్సును మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు ప్రసంగించారు. గత ప్రభుత్వం చేపట్టని ప్రగతి పనులను ముందుకుతీసుకెళ్తామని స్పష్టం చేశారు. మూడు దశాబ్దాలుగా స్థిరాస్తి రంగం ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు. దావోస్ పర్యటనలో మౌలిక వసతులపై కూడా చర్చించామని, సుస్థిరమైన విధానంలో స్థిరాస్తి రంగం అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. విధానపరమైన నిర్ణయాల్లో పారిశ్రామికవేత్తల సహకారం అవసరమని శ్రీధర్ బాబు తెలియజేశారు. అలాగే గత ప్రభుత్వం చేపట్టిన ప్రగతి పనులను కాంగ్రెస్ సర్కార్ నిలిపివేయదని మంత్రి అన్నారు.



## ఓటర్లపై ఒత్తిడి తెచ్చే వారిపై కఠిన చర్యలు

వార్త 2లో

# తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా మహేందర్ రెడ్డి

### మాజీ డిజిపి పేరును ఆమోదించిన గవర్నర్ తమళిసై
### సభ్యుల నియామకంతో ఇక ఉద్యోగాల భర్తీకి చర్యలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి నియమితులయ్యారు. మహేందర్ రెడ్డి నియమాకాన్ని గవర్నర్ తమిళిసై ఆమోదించారు. నిబద్ధత కలిగిన అధికారిగా ఆయన పేరు తెచ్చుకున్నారు. తన సర్వీసులో ఎక్కడా మచ్చలేకుండా అంచెలంచెలుగా ఆయన డిజిపిస్థాయికి ఎదిగారు. అంతకుముందు టిపిఎస్సీ పదవిలో జనార్ధన్ రెడ్డి ఉండగా.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తన పదవికి రాజీనామా చేశారు. జనార్ధన్ రెడ్డి హయాంలోనే పేపర్లు లీక్ కావటం.. పరీక్షలు వాయిదా పడటం జరిగింది. ఈ క్రమంలోనే కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్‌ను ప్రక్షాళన దిశగా అడుగులు వేసింది. కొత్త కమిషన్ ఛైర్మన్ పదవికి చాలా మంది దరఖాస్తు చేసుకున్నారు. సమర్థత, భద్రత, విశ్వసనీయత అంశాలను పరిగణలోకి తీసుకుని ఛైర్మన్ పోస్టుకు మహేందర్‌రెడ్డి పేరును కాంగ్రెస్ ప్రభుత్వం సిఫార్సు చేసింది. ప్రభుత్వ సిఫార్సును గవర్నర్ తమిళిసై ఆమోదిండమంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి నియామకం అయ్యారు.కమిషన్ నియామకానికి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించగా ఛైర్మన్ పదవి కోసం 50 మంది సభ్యుల కోసం 321 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి నిర్మలతో కూడిన స్క్రీనింగ్ కమిటీ దరఖాస్తులను పరిశీలించింది. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా విశ్రాంత ఐపీఎస్ అధికారి మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డిని ప్రతిపాదిస్తూ గవర్నర్ తమిళిసైకు ఫైల్ పంపారు. ఈ నిర్ణయానికి గవర్నర్ ఆమోదం తెలపడంతో టీఎస్ పీఎస్సీ నూతన ఛైర్మన్ గా మహేందర్ రెడ్డి నియామకం ఖరారైంది. గత ప్రభుత్వ హయాంలో ప్రశ్నాపత్రాలు లీక్ కావడం, పరీక్షల నిర్వహణలో బోర్డు విమర్శల పాలయింది. మళ్లీ మళ్లీ పరీక్షలు నిర్వహించడం వల్ల నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో యూపీఎస్సీ తరహాలో టీఎస్ పీఎస్సీని ప్రక్షాళన చేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చింది. అందుకు అనుగుణంగా కమిషన్ మొత్తాన్ని ప్రక్షాళన చేసి కొత్త బోర్డును నియమించి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నిబంధనల ప్రకారం బోర్డులో ఛైర్మన్, 10 మంది సభ్యులు ఉండాలి. ప్రస్తుతం ఇద్దరు సభ్యులు మాత్రమే ఉన్నారు. ఛైర్మన్ పదవితో పాటు 8 మంది సభ్యుల పోస్టులు ఖాళీగా ఉండగా.. ఛైర్మన్ గా మహేందర్ రెడ్డిని నియమించారు. ఇక, బోర్డులో కీలకమైన కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పోస్టుకు నిబంధనల ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందిన, తెలంగాణ ఐఏఎస్ ను ఈ పోస్టులో నియమించాల్సి ఉంటుంది. గతంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గా పని చేసిన ఐఏఎస్ అధికారి సంతోష్.. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది. ఛైర్మన్ గా మహేందర్ రెడ్డి నియామకం ఖరారైన నేపథ్యంలో ఇక సభ్యుల నియామకంపై దృష్టి సారించనుంది. కొత్త బోర్డు సభ్యులను నియమించిన తర్వాతే పోటీ పరీక్షలు నిర్వహించాలని సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్ అనుసరిస్తున్న విధి విధానాలను అధ్యయనం చేసేందుకు ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేశారు. కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెరుగైన విధానాలను కమిటీ అధ్యయనం చేసింది. కొన్ని రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్ల పనితీరును పరిశీలించనుంది. తర్వాత అధ్యయన నివేదిక సభ్యులు ప్రభుత్వానికి అందజేయనున్నారు. ఇటీవలే యూపీఎస్సీ ఛైర్మన్‌ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. పోటీ పరీక్షల నిర్వహణ పారదర్శకంగా నిర్వహించేందుకు సలహాలను కోరారు. కొత్త బోర్డు నియమించిన వెంటనే ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసే అవకాశం ఉంది. గ్రూప్-2 పరీక్షలతో ఇప్పటి వరకు పరీక్షల తేదీలు ప్రకటించని నోటిఫికేషన్లకు షెడ్యూల్ ప్రకటించనుంది.

# మేము కట్టేవి వద్దన్నారు.. మరి మీరు చేస్తుందేంటి?

### హైకోర్టు నూతన భవన నిర్మాణానికి కాంగ్రెస్ సర్కార్ స్థలం కేటాయించడంతో పాటు.. అందుకుకావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుండటంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హైకోర్టు నూతన భవన నిర్మాణానికి కాంగ్రెస్ సర్కార్ స్థలం కేటాయించడంతో పాటు.. అందుకుకావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుండటంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. "మేము సచివాలయం కడితే అభ్యంతరం చెప్పారు. కొత్త అసెంబ్లీ కడతామంటే వద్దు అన్నారు. కానీ వాళ్లు వంద ఎకరాల్లో హైకోర్టు కడతామని అంటున్నారు. మరి దీన్ని ఏమంటారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవు అంటున్నారు... మరి సీఎంకు కొత్త క్యాంప్ కార్యాలయం కడుతున్నారు.. అవసరమా?" అంటూ ప్రశ్నలు సధించారు. సీఎంలు మారినప్పుడల్లా కొత్త క్యాంప్ కార్యాలయాలు కడతారా? అని నిలదీశారు. రైతు భరోసా ఇస్తున్నట్లు రేవంత్ రెడ్డి దావోస్‌లో పచ్చి అబద్ధం చెప్పారని మండిపడ్డారు. అబద్ధం చెప్పిన సీఎం తెలంగాణ రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పార్లమెంటరీ సమావేశం పెట్టారని.. గాయం తర్వాత కేసీఆర్ మొదటి సమావేశం నిర్వహిస్తున్నారన్నారు. ఎల్లుండి (జనవరి 27) తెలంగాణ భవన్‌లో మైనార్టీ సెల్ సమావేశం ఉంటుందన్నారు. శనివారం నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్ష సమావేశాలు ఉంటాయన్నారు. గ్రామ పంచాయితీ భవనాలు ప్రారంభం చేయకుండా ప్రభుత్వం ఆపుతోందని మండిపడ్డారు. సర్పంచ్‌ల మనోభావాలను దెబ్బ తీస్తోందన్నారు. దమ్ముంటే ఎన్నికలు పెట్టాలని లేదంటే ఉన్న సర్పంచ్‌లకు పొడిగింపు ఇవ్వాలన్నారు. 80 శాతం బీఆర్ఎస్ సర్పంచ్‌లే ఉన్నారని ప్రభుత్వం దురాలోచనలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దౌల్తాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి ఏ హోదాలో కూర్చున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వానికి సలహాదారులు ఉండొద్దని గతంలో కోర్టుకు వెళ్లిందే రేవంత్ రెడ్డి అని గుర్తుచేశారు. మున్సిపాలిటీల్లో అవిశ్వాసాలు పెట్టిన చోట విప్ జారీ చేశామని.. విప్ ధిక్కరిస్తే చర్యలు తప్పవని కేటీఆర్ హెచ్చరించారు.

# పంచాయతీ ఎన్నికలు ఇప్పటికిప్పుడు నిర్వహించే పరిస్థితి లేదు

### తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి
### వేములవాడ రాజన్నను దర్శించుకున్న సీతక్క
### దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ

వేములవాడ,అక్షిత ప్రతినిధి :

సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వేములవాడ దేవస్థాన అభివృద్ధికి సంబంధించిన సమావేశం ఏర్పాటు చేస్తామని పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మంత్రి కుటుంబ సభ్యులు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయ అతిథి గృహానికి చేరుకున్న మంత్రికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ పూల మొక్కలు బహూకరించి సాదర స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మన పూర్వీకులు మనకు వారసత్వంగా ఇచ్చిన తెలంగాణలోని రాజన్న ఆలయం, సమ్మక్క ? సారక్క జాతర, ఇతర ఆధ్యాత్మిక క్షేత్రాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. పంచాయతీ ఎన్నికలు ఇప్పటికిప్పుడు నిర్వహించే పరిస్థితి లేదని ఆమె తెలిపారు. దానికి సంబంధించి ఎట్లా చేయాలో అనేది ఇవాళ, రేపు నిర్ణయిస్తామన్నారు. తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని రాజరాజేశ్వర స్వామి వారిని కోరుకున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు.

# గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీలు

### కోదండరామ్, మీర్ అమీర్ అలీఖాన్ నియామకం

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీలను తమిళిసై సౌందరరాజన్ ఎంపిక చేశారు. ప్రొఫెసర్ కోదండరామ్, మీర్ అమీర్ అలీఖాన్‌ల ఎంపికకు ఆమె ఆమోదం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు సంబంధించి ప్రతిపాదనలు పంపింది. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన ప్రొఫెసర్ కోదండరామ్, సియాసత్ పత్రిక రెసిడెంట్ ఎడిటర్ జావెద్ అలీఖాన్ కుమారుడు మీర్ అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అమరుల్లా ఖాన్ పేర్లను గవర్నర్ ఆమోదించారు. వీరిద్దరినీ ఎమ్మెల్సీలుగా నియమిస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. వీరి నియామకానికి గవర్నర్ ఆమోదం తెలుపగా.. గవర్నర్ కార్యాలయం గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, మరొకరి పేరును ప్రభుత్వం ప్రతిపాదించగా.. గవర్నర్ తిరస్కరించారు. దాంతో ఆ రెండు స్థానాలు అలాగే ఖాళీగా ఉన్నాయి. ఇప్పుడు ఈ స్థానాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇద్దరు పేర్లను ప్రతిపాదించగా.. గవర్నర్ తమిళిసై ఆమోద ముద్ర వేశారు.

# పురుగుల మందు తాగి ఏకుల ఉపేందర్ మృతి

అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:



అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన ఏకుల ఉపేందర్ తండ్రి సుందరయ్య వయస్సు 24 సంవత్సరములు,కులం మాల వృత్తి ఆటో డ్రైవరు అనే అతను బుధవారం రాత్రి అందాజుగా 10.00 గంటల సమయంలో మద్యంకు అలవాటు పడి ప్రతి రోజు త్రాగుతున్నాడు అని కుటుంబసభ్యులు మందలించగా మనస్తాపంతో పురుగుల మందు తాగాడు విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి 1.10 గంటల సమయంలో మరణించాడని మృతుని అన్న ఏకుల మహేశ్ ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి,పోస్ట్ మార్టం అనంతరం మృత దేవహంను బందువులకు అప్పగించి,విచారణ చేస్తున్నామని ఎస్ఐ హరిబాబు తెలిపారు.

# తెలంగాణలో పోలీస్ రాజ్యం

### జీవన రెడ్డి ప్రోద్భలంతో కేసులు
### మీడియా సమావేశంలో కవిత విమర్శలు

జగిత్యాల, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. జగిత్యాల సబ్‌జైలులో హబ్సిపూర్ సర్పంచ రాజేశ్వర్ రెడ్డిని ఎంఎల్‌సి కవిత పరామర్శించారు. మెట్‌పల్లి బిఆర్ఎస్ కార్యాలయంలో ఎంఎల్‌సి కవిత మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ నేతలపై అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తోందని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ ఎంఎల్ఎ జీవన్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో మహిళలు, విద్యార్థులు, రైతులకు రక్షణ కరువైందని విమర్శలు గుప్పించారు. జీవన్ రెడ్డి క్షకపూరిత చర్యలు పాల్పడితే ప్రజలు తిరగబడే రోజు వస్తుందని కవిత హెచ్చరించారు. ప్రజల కోసం జీవన్ రెడ్డి పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కానీ ఇతర పార్టీల నాయకులపై అక్రమ కేసులు పెడితే ఊరుకోమని, చట్ట పరంగా ఎదుర్కొంటామని సవాల్ విసిరారు. గత 30 ఏళ్లలో జరగని అభివృద్ధి బిఆర్ఎస్ పాలనలో జరిగిందని ప్రశంసించారు. తమ పాలనలో ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలను పువ్వుల్లో పెట్టుకొని చూసుకున్నా మని తెలిపారు. యూనివర్సిటీలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఆడపిల్ల జట్టును మహిళ పోలీసులు లాగిన సంఘట నను కవిత ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఖాకీల రాజ్యం నడుస్తోందని దుయ్యబట్టారు. గతంలో కాంగ్రెస్, ఖాకీలపై పోరాటం చేసి తెలంగాణ తెచ్చుకున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చి హామీలు ప్రజలకు చేరే వరకు పోరాటం చేస్తామని కవిత హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం చేస్తుందని ఎమ్మెల్సీ కవితఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అన్యాయంగా అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. గురువారం కవిత జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ తీరుపై నిప్పులు చెరిగారు.అభివృద్ధిని పక్కనపెట్టి, సాధ్యం కానీ హామీలిచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టిస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలపై ఘాటుగా స్పందిం చారు. జగిత్యాల రూరల్ మండలం హబ్సిపూర్ సర్పంచ్‌పై అక్రమ కేసులు ముమ్మాటికీ కక్ష్యపూరిత చర్యే అన్నారు. జీవన్ రెడ్డి 30 ఏళ్ల అధికారంలో ఎన్నడూ జరగని అభివృద్ధి ఎమ్మెల్యే సంజయ్ పదేళ్లలో చేసి చూపించారన్నారు. జరిగిన అభివృద్ధిని ఓర్వలేక అధికారం మారడంతో అక్రమ కేసులు మొదలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుట్రలను రాజకీయంగా, చట్టపరంగా ఎదుర్కొంటా మని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు తిరగబడతారన్నారు. అమలు కానీ వాగ్దానాలు ఇచ్చారు. వాటిని ముందు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కక్ష పూరిత చర్యలను ప్రజలు తిప్పి కొడతారన్నారు. యూనివార్సిటీ భూముల విషయంలో విద్యార్థిని జుట్టు పట్టుకొని లాక్కెళ్తున్న పరిస్థితి ఉంది. ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ తెలంగాణలో లేదని పేర్కొన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కార్యకర్తలకు, నాయకులకు పార్టీ అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు.

# ఓటర్లపై ఒత్తిడి తెచ్చే వారిపై కఠిన చర్యలు

### పాడి కౌశిక్ రెడ్డిపై చర్య తీసుకోవాల్సిందే
### జాతీయ ఓటరు దినోత్సవంలో గవర్నర్ తమిళసై

హైదరాబాద్,

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి తీరుపై రాష్ట్ర గవర్నర్ తమిళి సై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లను ఉద్దేశించి పాడికౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఓటర్స్ డే సందర్భంగా గవర్నర్ ప్రస్తావించారు. ఓటు వెయ్యకపోతే కుటుంబంతో ఆత్మహత్య చేసుకుంటానన్న పాడి కౌశిక్ వ్యాఖ్యలపై మండిపడ్డ గవర్నర్.. అలాంటి వాళ్లపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించారు. నేషనల్ ఓటర్స్‌డే సందర్భంగా జేఎన్‌టీయూలో నిర్వహించిన సభలో గవర్నర్ మాట్లాడుతూ... ఓటు వేయకపోతే ఆత్మహత్య చేసుకుంటా అని ఓ అభ్యర్థి అన్నారని.. ఎలక్షన్ కమిషన్ అలాంటి వాళ్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లను ఎవరూ ఒత్తిడి చేయవద్దన్నారు. ఓటుశాతం పెరగడానికి ప్రకటనలు ఒక్కటే ఉపయోగపడవు అనేది ఈసీ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఓట్ మోస్ట్ పవర్ ఫుల్ ఆయుధమని.. డెమొక్రసీ బతకాలి అంటే ఓటు వేయాలని స్పష్టం చేశారు. మంచి అభ్యర్థిని ఎన్నుకుంటే మంచి పాలన అందుతుందని... ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని గవర్నర్ కోరారు. ఓటు వేయడం అందరి హక్కు అని గవర్నర్ అన్నారు. స్టేట్ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్‌కు మధ్య వారధిగా ఉండటం తన బాధ్యత అని చెప్పుకొచ్చారు.

# బిఆర్ఎస్‌ను బొందపెట్టాల్సిందే..

### విధ్వంసం చేసిన తెలంగాణ పునర్నిర్మాణం మా లక్ష్యం
### ఆర్థిక దివాళా నుంచి గట్టెక్కించే ప్రయత్నం మాది
### అందుకోసం తాను మేస్త్రీ అవతారం ఎత్తుతా
### జీతాలు ఇవ్వలేని దుస్థితికి తెలంగాణను తెచ్చారు
### పార్లమెంట్ట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను బొందపెట్టాల్సిందే
### కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి కృషి చేయాలి
### కాంగ్రెస్ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో సిఎం రేవంత్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణను పునర్నిర్మించే క్రమంలో తాను మేస్త్రీనేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఆర్థక విధ్వంసం సృష్టించి, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి గత పాలకులు తీసుకుని వచ్చారని మరోమారు ధ్వజమెత్తారు. ఈ క్రమంలో బిఆర్ఎస్‌ను బొందపెట్టాల్సిందేనని, కెసిఆర్ పీక పిసికే కార్యక్రమం కాంగ్రెస్ చేపట్టిందని స్పష్టం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెల్చుకుని రాహుల్‌ను ప్రధానిని చేయడమే మనముందున్న లక్ష్యమన్నారు. కార్యకర్తల శ్రమవల్లే తెలంగాణ లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన బూత్‌స్థాయి కన్వీనర్ల సదస్సులో ఆయన ఆవేశంగా ప్రసంగించారు. రాహుల్‌గాంధీ పాదయాత్రతోనే కర్ణాటకలో, తెలంగాణలో అధికారంలోకి వచ్చాం. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పాం. అధికారంలోకి వచ్చి 50 రోజులు కాలేదు.. హామీలు అమలు ఎక్కడ అని భారాస నేతలు అడుగుతున్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో మరో రెండు హామీలు అమలు చేస్తాం. ఫిబ్రవరి ఆఖరు వరకు రైతు భరోసా నగదు అందిస్తాం. భారాస ఇచ్చిన హమీలు అమలు చేశారా అని అంటూనే.. పదేళ్లలో కేసీఆర్ చేసిన విధ్వంసాన్ని సరిదిద్దాలి. కొందరు నన్ను మేస్త్రి అని విమర్శిస్తున్నారు. అవును.. తెలంగాణను పునర్‌నిర్మించే మేస్త్రీనేనని అన్నారు. అవినీతిపరులు, కోటీశ్వరులను కేసీఆర్ రాజ్యసభకు పంపించారు. బలహీన వర్గాల బిడ్డలు మందు శామ్యూల్, వెడ్మ బొజ్జుకి కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇచ్చి గెలిపించింది. రైతు బిడ్డనైన నేను కాంగ్రెస్‌లో సీఎం అయ్యాను. కాంగ్రెస్ పార్టీలో అందరికీ అవకాశాలు ఉంటాయి. లోక్‌సభ ఎన్నికలు అత్యంత కీలకం. భారాసను మొన్న ఎన్నికల్లో ఓడించాం.. పార్లమెంట్ ఎన్నికల్లో తరిమికొడదాం. పులి



వస్తుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. పులి వస్తే బోనులో పెట్టి బొందపెడతాం. మోదీ, కేసీఆర్ వేరువేరు కాదు. అభ్యర్థులను మారిస్తే గెలిచే వాళ్లమని భారాస నేతలు అంటున్నారు. మార్చాల్సింది అభ్యర్థులను కాదు.. కేసీఆర్ కుటుంబాన్ని అని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు తాను ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో 'సీఎం పదవి అనేది గుంపు మేస్త్రి పాత్ర వంటిద'ని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఎలా విమర్శలొచ్చాయో అందరికీ తెలుసు. ఇప్పటికీ సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేస్తూనే ఉన్నారు. తాజాగా ఈ ట్రోల్స్‌కు సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తాను మేస్త్రినే అని, మీరు విధ్వంసం చేసిన తెలంగాణను పునర్నిర్మాణం చేస్తున్న మేస్త్రినంటూ బీఆర్ఎస్‌పై రేవంత్ ధ్వజమెత్తారు. మిమ్మల్ని ఘోరీ కట్టే మేస్త్రిని కూడా తానేనంటూ వార్నింగ్ ఇచ్చారు. ఈ నెలలోనే ఇంద్రవల్లి వస్తాను. కాస్కోండి అంటూ సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణ సంపదను దోచుకున్న వాళ్లకు కేసీఆర్ రాజ్యసభ సభ్యులను చేశారని.. రూ. 50 వేలు కూడా లేకున్నా 52 వేల మెజార్టీతో గెలుపొందిన మందుల శామ్యూల్‌కి తాము టికెట్ ఇచ్చామని ఆయన చెప్పారు. గతంలో మార్చి వరకు రైతుబంధు ఆపిన సన్నాసులే ఇప్పుడు మాట్లాడుతున్నారు.. కార్యకర్తల కష్టంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. వారి చెమటతో నేను సీఎం అయ్యానని అన్నారు. మా ప్రభుత్వం ఏర్పడి 50 రోజులు కాలేదు.. వాళ్ల పాలనలో ఏమీ చేయలేని సన్నాసులు.. బిల్లా రంగాలు ప్రభుత్వంపై దుష్ప్రచారాని కి బయల్దేరారు అని రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని గత పాలకులు తీసుకొచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దేశంలో త్యాగం అంటే గాంధీ ఫ్యామిలీదేనని అన్నారు.. రాజీవ్ వీర మరణం తర్వాత ప్రజలకోసం సోనియాగాంధీ ముందుకు వచ్చారన్నారు. గాంధీ కుటుంబం త్యాగాలు చేసినప్పుడు ప్రధాని మోదీ ఎక్కుడున్నారని ప్రశ్నించారు. దేశంలో పాలనపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. దేశాన్ని కాపాడటం కోసం ఇందిరాగాంధీ ప్రాణ త్యాగం చేశారన్నారు. ఎన్నో పదవులు సోనియా గాంధీ త్యాగం చేసిందన్నారు. 2004, 2009లో ప్రధాని అయ్యే అవకాశం ఉన్నా సోనియా గాంధీ పదవి వదులుకున్నారని చెప్పారు. యువతకు కంప్యూటర్లు, 18 యేళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీదే అన్నారు. సోనియాగాంధీ,రాహుల్ ను వేధించేందుకే ప్రధాని మోదీ ఈడీ, సీబీఐ కేసులు పెడుతున్నారని ఆరోపించారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీని లోక్ ఎన్నికల్లో గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ కమిటీలు వేస్తామని, అందులో అందరికీ అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖర్గే తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట అభివృద్ధి కావాలంటే దళిత మహిళను పీఠంపై నుంచి దించాలా

## నాడు అభినవ అంబేద్కర్లు అయిన కేసీఆర్, మంత్రి జగదీష్ రెడ్డిలు నేడు దెయ్యాలుగా ఎందుకు మారారు

## నాలుగేళ్లలో మహిళగా చైర్పర్సన్ చేసిన అవినీతి ఏంది చేయని అభివృద్ధి ఎందో చెప్పాలి

## టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు



**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

70 సంవత్సరాల సూర్యాపేట మున్సిపల్ చరిత్రలో ఒక జనరల్ స్థానంలో దళిత మహిళను మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ గా చేస్తే నేడు అధికారపక్షం పన్నాగాలు పన్ని అవిశ్వాసం పెట్టి ఆమెను పీఠం పైనుంచి దించేయాలనుకోవడం కుట్ర పూరితం, దుర్మార్గమైన చర్యా అని టిఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ అన్నారు. సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ పై పెట్టిన అవిశ్వాసాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ గురువారం బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించి మాట్లాడారు. నాలుగేళ్ల పరిపాలనలో మున్సిపల్ చైర్పర్సన్ అన్నపూర్ణ చేసిన అవినీతి ఏమిటో చేయని అభివృద్ధి ఏందో చెప్పాలన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో విలీన గ్రామాలు కలిసినప్పటికీ ఏ ఒక్క వార్డును నిర్లక్ష్యం చేయకుండా అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేసిన ఘనత మున్సిపల్ చైర్పర్సన్ అన్నపూర్ణ కే దక్కుతుందన్నారు. కరోనా సమయంలో కూడా ప్రతి వార్డుకు వెళ్లి ఎవరికి ఏం కావాలో అడిగి తెలుసుకుని మంత్రి జగదీష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సేవలు అందించిన అన్నపూర్ణ ను చైర్పర్సన్ పదవి నుంచి దింపేయాలనుకోవడం అనాలోచితం అన్నారు. నాడు ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి జగదీష్ రెడ్డిలు ఓ జనరల్ స్థానంలో దళిత మహిళను చైర్పర్సన్ గా చేస్తే పాలాభిషేకాలు చేసిన నాయకులు నేడు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో సమాధానం చెప్పాలి. అధికార పక్షంలో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని అనుకోవడం పొరపాటని అగ్రవర్ణాలతో కలసి అధికారపక్షం ఆడించే కుట్రలో కౌన్సిలర్లు బలి కావద్దని అన్నారు. సూర్యాపేట మున్సిపల్ కౌన్సిలర్లు ఇప్పటికైనా ఆలోచించి అవిశ్వాసాన్ని ఉపసంహరించుకొని మున్సిపల్ చైర్పర్సన్ అన్నపూర్ణతో కలిసి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్పర్సన్ అన్నపూర్ణపై పెట్టిన అవిశ్వాసాన్ని వెనక్కు తీసుకొని పక్షంలో టిఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ప్రతి కౌన్సిలర్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రావణ్ కుమార్ మాదిగ, పట్టణ అధ్యక్షుడు పిడమర్తి మధు, జిల్లా మహిళా అధ్యక్షురాలు బొడ్డు సైదమ్మ, నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు మల్సూర్, నాయకులు బొల్లి అశోక్, నకిరేకంటి సైదులు, కొండేటి సందీప్, మీసాల శివరామకృష్ణ, ఎడవెల్లి రాము, సూరారపు నాగయ్య, ఒగ్గు రవి, ములకలపల్లి కోటయ్య, ములకలపల్లి శ్రీను, పాల్గొన్నారు.

# ప్రతి సమస్యను పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తాను...జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి





**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

గురువారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలోని ప్రతి సమస్య త్వరలోనే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షురాలు సరస్వతి, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ గుప్తా, జాయింట్ సెక్రటరీ మధు, రమేష్ , కార్యవర్గ సభ్యులు మనోహర్, బిక్షమయ్య, కాలనీ సభ్యులు లక్ష్మీపతి, శేఖర్, అంజిరెడ్డి, యాదిరెడ్డి, బాలకృష్ణ, పద్మ, వాణి, రుక్మిణి, కృష్ణకుమారి, కుమారి మరియు పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సంబంధిత అధికారులతో కలిసి రేపు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించబడే గణతంత్ర దినోత్స వ వేడుకల ఏర్పాట్లను గురువారం పరిశీలించారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ఏకైక ఆయుధం వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య





**వరంగల్, అక్షిత బ్యూరో:**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జి డబ్ల్యు ఎం సి కార్యాలయం నుండి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఎంఏ హాల్లో జరిగిన కార్యక్రమంలో వృద్ధ ఓటర్ల ను సన్మానించి, యువ ఓటర్లకు ఎపిక్ కార్డులు అందజేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే. వరంగల్ తహిషిల్దార్ మొహ్మద్ ఇక్బాల్, సీకేఎం,ఎవివి వివిధ కాలేజీల. జాతీయ సేవా పథకం విద్యార్థినీలు పాలడుగుల నికిత,సానియా,దిశా,పావని తది తరులు పాల్గొన్నారు. అనంతరం ఎంజీఎం కూడలిలో విద్యార్థుల చే ఓటర్ల ను చైతన్యపర్చేలా మానవహారం, ఫ్లాష్ మాబ్ నిర్వహించారు.

# దేశ అభవృద్ధికి నూతన ఓటర్లే దిక్సూచి ప్రధానమంత్రి మోదీ



**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న నమో నవమత దాత సమ్మేళనం సందర్భంగా రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు అధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇంజనీరింగ్ కళాశాలలో మరియు వికాస్ ఫార్మా కళాశాలలో %బాజుణ% స్ర్కీన్ ద్వార ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా పాల్గొని మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన యువత ఓటు నమోదు చేసుకొని దేశ అభివృద్ధి కొరకు ఓటు హక్కును వినియోగించుకోవాలని యువతను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోడి ప్రసంగించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు సంతోష్, నూకల శైలేందర్, యువమోర్చ నాయకులు, సంగు సాయికృష్ణ, కొప్పుల క్రాంతి రెడ్డి, జోగం సాయి నాయుడు, నరేష్, గోపి యాదవ్, భాను మాస్టర్, మరియు బిజెపి, నాయకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును నమ్ముకొండి... అమ్ముకొకండి



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం నీరునెముల గ్రామంలో గురువారం రోజున జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా సామాజిక కార్యకర్త నోముల యాదగిరి గ్రామ మహిళలచే మరియు ఓటర్ మహాశయులతో ఓటు ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా పొందిన ఓటు హక్కును దుర్వినియోగం చేయకుండా ఓటు హక్కును నమ్ముకుందాం ఓటును అమ్ముకోవద్దని అది మిమ్మల్ని నిలబెడుతుంది, ఓటు హక్కు ద్వారా పోరాడి రాజులవుతారో అమ్ముడుపోయి బానిసలు అవుతారో నిర్ణయం మన చేతుల్లో ఉంది అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్న మాటలను ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు, అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కొరకై దరఖాస్తు చేసుకోవాలని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చలమల్ల గోవర్ధన్ కన్నబోయిన పద్మ, చలమల్ల ధనంజయ, పల్లెర్ల రవి, మహిళా సోదరీమణులు పద్మ మల్లమ్మ పూజిత భవాని యాదమ్మ హేమలత యాదమ్మ రాధిక శివ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన గ్రీన్ గ్రోవ్ స్కూల్ విద్యార్థులు




### కార్యక్రమానికి హాజరైన చిట్యాల ఎస్సై ఇరుగు రవి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

నల్గొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డుపై భారీ ర్యాలీ నిర్వహించారు ర్యాలీ అనంతరం వాహనదారులకు భద్రతా నియమావళి పై విద్యార్థులు రోడ్డు నియమాలు పాటించకపోతే ఎటువంటి ప్రమా దాలు ఎదురవుతాయో వాటి నుండి ఎలా కాపాడుకోవాలో పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిట్యాల ఎస్సై ఇరుగు రవి పాల్గొన్నారు ఇందులో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ విద్యార్థి దశలోని రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని భవిష్యత్తులో ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాలను జరగకుండా రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఇటువంటి కార్యక్రమం విద్యార్థులు చేయడం చాలా అభినందించవలసిన విషయమని ప్రతి విద్యార్థి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తమ వంతు అవగాహన సూచనలను తల్లిదండ్రులకు, చుట్టుపక్కల ఉన్న ప్రజలకు తెలియజేసి రోడ్డు ప్రమాదాల నిర్మూలనకు తమ వంతు సాయం అందించాలని తెలియజేశారు ఈ కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, ఏవో పోల గోవర్ధన్ వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము బాలగోని లింగయ్య, రంగినేని అనిత మ హమ్మద్ ఫరీద్, వేలుపెల్లి చంద్రశేఖర్, ఉమారాజు మధు వి ద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుని పాల్గొన్నారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది...ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**



బాధిత తండ్రి కోటేశ్వరరావు కి 1,50,000 రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి

నాగోల్ డివిజన్ పరిధిలోని సాయినగర్ కు చెందిన లక్ష్మి నాగరాజు రోడ్డు ప్రమాదంలో గాయపడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారు పంజాగుట్ట నిమ్స్ నందు చేరిక చేయడం జరిగింది. అయితే వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి గాను వారికి 1,50,000(ఒక లక్ష యాభై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ .పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం. సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు .పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పనిచేస్తాను అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ భా ర స పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ,పొగుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజ్ పనులను పర్యవేక్షించిన మాజీ బి.యన్.రెడ్డి నగర్ కార్పొరేటర్ ముద్ద గౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్

వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీలో ప్రభుత్వ నిధులు 33 లక్షల రూపాయలతో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మీప్రసన్న రాంమోహన్ గౌడ్ పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ సిరివెన్నెల, కాలనీ అధ్యక్షురాలు సరస్వతి, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ గుప్తా, జాయింట్ సెక్రటరీ మధు, రమేష్ , కార్యవర్గ సభ్యులు మనోహర్, బిక్షమయ్య, కాలనీ సభ్యులు లక్ష్మీపతి, శేఖర్, అంజిరెడ్డి, యాదిరెడ్డి, బాలకృష్ణ, పద్మ, వాణి, రుక్మిణి, కృష్ణకుమారి, కుమారి మరియు పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇష్టానుసారం పైసలు దండుకుంటున్న బాలాజీ ఆసుపత్రి... రోగుల ప్రానాలంటే లెక్క లేదు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గత ఐదు రోజులుగా బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాంపాక భద్రమ్మ అనే వృద్ధురాలు మరణించడంతో హాస్పిటల్ ముందు మృతురాలి బంధువులంతా కలిసి పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు ఈనెల 20వ తారీఖున రాంపాక భద్రమ్మ గ్రామం మద్దిరాల, సూర్యపేట నివాసి కాగా భద్రమ్మ ఇంట్లో కాలుజారి కింద పడడంతో వరంగల్ లోని బాలాజీ ఆసుపత్రికి బంధువులు తీసుకొచ్చారనీ వెంటనే ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ సుధీర్ కుమార్ ఆమెను పరిశీలించి తుంటి విరిగిందని నిర్ధారించారనీ ఆ తర్వాత అన్ని పరీక్షలు చేసి ఆపరేషన్కు సహకరించడం లేదని ఆమె కాళ్లు చేతులు కట్టివేసి మత్తు ఇంజక్షన్ వేసి ఆపరేషన్ చేశారనీ దీంతో కోమాలోకి వెళ్లిన ఆమె స్పృహలోకి రాలేదనీ ఇలా మూడు రోజులు రాకపోయేసరికి డాక్టర్లను బంధువులు గట్టిగా మందలించడంతో ఇంకో ఇంజక్షన్ వేస్తే కోలుకుంటుందని ఎటువంటి అర్హత సర్టిఫికెట్స్ లేనటువంటి ఇంటర్మీడియట్ చదువుతున్నటువంటి వాళ్లతో ఇంజక్షన్ వేయించారు దీంతో 25వ తారీఖున తెల్లవారుజామున నాలుగు గంటలకు బంధువులతో ఆమె చనిపోయింది మీరు బాడీని తీసుకువెళ్లండి అని డాక్టర్ చెప్పారు దీంతో బంధువులందరూ ఆసుపత్రి ముందు గొడవకు దిగారు డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే మనిషి ప్రాణం తీశారని సాధారణ ప్రజలకు ఇక్కడికి వస్తే ఏం న్యాయం చేస్తారని నిలదీశారు అడ్డగోలుగా పైసలు దండుకుంటూ మెరుగైన వైద్య చికిత్స చేయడం లేదంటూ బంధువులు వాపోయారు ఆరోగ్యశ్రీ ఉన్నా కూడా డబ్బులు కడితేనే అడ్మిట్ చేసుకుంటామని చెప్పి ఆరోగ్యశ్రీ ఉన్నా సరే డిపాజిట్ల పేరుతో పెద్ద ఎత్తున పైసలు దండుకుంటూ ఉన్నారు అదేవిధంగా ఆపరేషన్ చేసే ముందు ఇవ్వాల్సిన మోతాదు కంటే ఎక్కువ మోతాదులో మందు ఇచ్చి ప్రజల ప్రాణాలు తీస్తున్న బాలాజీ హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఎటువంటి సర్టిఫికెట్స్ అర్హత లేనటువంటి నర్సులు పైన చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ ఆంధ్ర బాలిక జూనియర్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులను తీసుకువచ్చి వారితో ఇంజక్షన్స్ వేయిస్తున్నారు కావున డిఎంహెచ్ఓ వెంటనే స్పందించి తక్షణమే ఈ యొక్క హాస్పటల్ ను సీజ్ చేయాలని అదేవిధంగా మృతురాలి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి పార్టీ కార్యకర్తలు ప్రశాంత్ చరణ్ వలి నవీన్ సాయికుమార్ దీప వినోద మంజుల ఉదయ్ శ్రీ అలివేలు రజిని సరిత పాల్గొన్నారు.



# సమావేశం కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు


శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తెలంగాణ లో అత్యధిక ఎంపీల సీట్ల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్ ల సమావేశంలో భాగంగా గురు వారం రోజున ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బూత్ ఏజెంట్ లతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణాలో భవిష్యత్ అంతా కాంగ్రెస్ పార్టీ దే విజయం అని ఆ విజయపరంపర కు కొనసాగింపుగా బూత్ లెవెల్ కన్వీనర్ ల సమావేశంలో ఓటర్ల నీ కాంగ్రెస్ పార్టీ వైపు కీ మళ్లించి అన్నీ వర్గాల ప్రజల ప్రజల అభ్యున్నతి ఒక్క కాంగ్రెస్ పార్టీ తో సాధ్యం అని తెలిపేలా కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్లు పనిచేయాలని దాని కోసం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్య చరణ ఉంటుందని ఆయన తెలిపారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# ఆలయ ధ్వజం, రాజ్యాంగం ఒక్కటే కాదు!




నా రచనలు చదివే చాలామంది లాగే నేను కూడా ప్రతి ఉదయం పత్రికలు చూడడంతో మొదలెడతాను. మొదట ఆన్‌లైన్‌లోనూ తర్వాత అచ్చులోనూ చూస్తుంటాను. జనవరి ఏడున ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక ఆన్‌లైన్‌లో భారత ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ గుజరాత్‌లో కొన్ని దేవాలయాలు సందర్శించడం గురించి ఇచ్చిన కథనంతో మొదలుపెట్టాను. ప్రసిద్ధమైన సోమనాథ్ దేవాలయం కూడా వెళ్లారు. నేను చదివిన కథనంతో పాటు ఇచ్చిన ఫోటోలో సిజెఐ దంపతులు హిందువులు చాలా పవిత్రంగా పరిగణించే ప్రఖ్యాతమైన ద్వారకాధీశ్ ఆలయాన్ని సభక్తికంగా సందర్శిస్తున్న దృశ్యం వుంది. తాను మహాత్మా గాంధీ జీవితాదర్శాలతో ప్రేరణతో వివిధ రాష్ట్రాల సందర్శన చేస్తున్నట్టు సిజెఐ చెప్పినట్టు ఆ కథనంలో వుంది. న్యాయ వ్యవస్థను ఎదుర్కొంటున్న సవాళ్లను అర్థం చేసుకోవడానికి పరిష్కారాలు కనుగొనడానికి చేస్తున్న ఈ పర్యటనలలో భాగంగానే గుజరాత్ వచ్చినట్టు ఆయన చెప్పారట. ఆయన గాంధీజీ గురించి చేసిన ఈ ప్రస్తావనే నన్ను ఆశ్చర్యపరచింది. ఎందుకంటే నేను లాయర్‌నో న్యాయమూర్తినో కాకపోయినా మహాత్మా గాంధీ జీవితం, వారసత్వం గురించి చాలా దశాబ్దాల పాటు అధ్యయనం చేస్తూ గడిపాను. దక్షిణాఫ్రికా నుంచి తిరిగి వచ్చిన తర్వాత గాంధీ ఒక ఏడాది పాటు దేశమంతటా రైళ్లలో తిరుగుతూ పర్యటించిన సంగతి బాగా తెలిసిన విషయమే. ప్రజా జీవితంలోకి ప్రవేశించే ముందు అన్ని అంశాలు ఆకళింపు చేసుకోవడానికే ఆయన పర్యటించారు. తర్వాత కాలంలో ఒక సంఘ సంస్కర్తగా, రాజకీయ నాయకుడుగా పని చేసే సమయంలోనూ గాంధీ దేశమంతా తిరుగుతూనే వున్నాడు. ఎక్కువగా రైలులోనూ ఎద్దుల బళ్లలోనూ చాలా సార్లు కాలి నడకతోనూ కూడా పర్యటించాడు. అయితే ధనికులు, పేదలు, ప్రసిద్ధులు, అనామకులు, స్త్రీలు, పురుషులు ఎవరైనా సరే దేశం గురించి ప్రజల గురించి బాగా లోతుగా అవగాహన పెంచుకోవడానికి పర్యటిస్తామంటే గాంధీ ఆమోదించేవాడు.

### గాంధీ ఇలా చేసి వుండేవాడా?

అయితే ఒక ప్రధాన న్యాయమూర్తి దేవాలయాలు సందర్శిస్తూ అక్కడ ఫోటోలు తీయించుకుని ఆ క్రమంలో ఇంటర్వ్యూలు కూడా ఇవ్వడాన్ని గాంధీ ఎలా చూసి వుండేవాడు? గాంధీ తనుగా ఎప్పుడూ ఒక హిందూ దేవాలయానికి వెళ్లలేదు. 1946లో మదుర మీనాక్షి ఆలయంలో చాలా కాలం నిషేధాల తర్వాత, దళితుల ప్రవేశాన్ని అనుమతించినపుడు మాత్రమే సందర్శించాడు. ఇలాంటి మినహాయింపులు చాలా తక్కువే వుంటాయి. తాను హిందువునని అభివర్ణించుకున్నాడు. కానీ ఆయన ఎంచుకున్న పూజా మార్గం మాత్రం సర్వ మత ప్రార్థనే. అది కూడా ఆరుబయిట హిందూ, ముస్లిం, పార్సీ, సిక్కు, జైన, క్రైస్తవ తదితర మతాల వారంతా కలిసి సామూహిక ప్రార్థన చేసే విధానంలోనే. వారందరూ వారి వారి మత గ్రంథాలను కలసి పఠించే పద్ధతినే పాటించేవారు. భారత దేశం సకల మతాల సమానతకు సంబంధించినదని చెప్పేందుకు ఆయన ఎంచుకున్న తనదైన ఎంతో లోతైన అర్థంతో మనసును కదిలించే విధానమది. సుప్రీంకోర్టు ప్రాంగణంలో లేక మరెక్కడైనా భారత ప్రధాన న్యాయమూర్తి తనలా సర్వ మత ప్రార్థనలు చేయాలని గాంధీ కోరుకుని వుండడు. ఆశించి వుండడు కూడా. మనం కూడా అలా కోరుకోవద్దు. హిందూ మత విశ్వాసాలను ప్రగాఢంగా అనుసరించే ఒక మాజీ ప్రధాన న్యాయమూర్తి నాకు తెలుసు. ఆయన కూడా ప్రతిరోజూ ఉదయం ప్రార్థనతో మొదలుపెట్టి ప్రార్థనతో ముగిస్తారని నాకు తెలుసు. అయితే అది తన పూజగది లోనే చేస్తారు. ఆ సిజెఐ పదవీ కాలం గురించి ఇప్పటికీ ప్రశంసాపూర్వకంగా మాట్లాడుతుంటారు. ఆయన ఆలయాలు సందర్శించేవారు గానీ ప్రచార పూర్వకంగా వెళ్లి ఫొటోలు అనుమతించేవారు కాదు. అది కూడా ఈ సందర్భంలో. అయోధ్యలో నూతన ఆలయం ఘనంగా జరుగుతున్న ప్రారంభోత్సవానికి పది రోజుల ముందు, అది కూడా హిందూ భక్తి సమర్పణంగా గాక హిందూత్వ ఆధిక్యతా వాద ప్రదర్శనగా జరుగుతున్న సమయంలో అసలే ఇలా చేసేవారు కాదు.

### ఆ ధ్వజం, రాజ్యాంగం ఒకటేనా?

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనంలో సిజెఐ చేసిన మరికొన్ని వ్యాఖ్యానాలు కూడా వున్నాయి. అవి ఆలోచించవలసినవే. సోమనాథ్, ద్వారాకాధీశ ఆలయాల సందర్శన సమయంలో తాను దర్శించిన ధ్వజాలను గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ”ద్వారాకాధీశ ఆలయ ధ్వజం చూసిన నేను చాలా ఉత్తేజపడ్డాను. అది పూరీ జగన్నాథ ఆలయంలో చూసిన దానిలాగే వుంది. మన దేశంలో ప్రతి చోటా వున్న ఈ సంప్రదాయం మనను కలిపివుంచుతుంది. ఆ ధ్వజంపైన శక్తి ఏదో వుంది. అది మనలను, లాయర్లను, జడ్జిలను, పౌరులను, అందరినీ కలిపి వుంచుతుంది. అదే మానవత్వం. చట్టబద్ధ పాలన రాజ్యాంగం అనే వాటితో పాలించబడే మానవత అని ఆయన అన్నారు. ఈ మాటలు సిజెఐ అన్నవి అన్నట్టే పొందుపరిచారని అనుకుంటున్నా. అదే నిజమైతే ఆయన మన ప్రాచీన ఆధునిక చరిత్రల గురించి చేసిన వ్యాఖ్యానాలు విమర్శనాత్మక పరీక్షకు నైతిక ప్రమాణాలకు కూడా నిలబడవని గౌరవంగానే చెప్పవలసి వుంటుంది. ఆలయాల ధ్వజాలు అందరినీ ఒకే మానవులుగా కలిపి వుంచలేదు. నిజానికి ఆ ధ్వజాలు కూడా అన్నిటికీ ఒకటిగా వుండవు. సిజెఐకి బాగా తెలిసిన విషయమే. మన హిందూ ఆలయాలు చరిత్రలో చాలా కాలం పాటు దళితులను అనుమతించలేదు. ఆలయాల పూజారులు వారిని లోపలికి వచ్చి పూజలు చేసుకోనివ్వలేదు. మహిళలను కూడా రుతు సమయంలో అనుమతించేవారు కాదు. ఇదేగాక ఆర్థిక, రాజకీయ, అధికార పరంగానూ సామాజికంగానూ దళితులను మహిళలను అనేక విధాల వివక్షకు గురి చేశారు. మహాత్మా గాంధీ వల్ల పూరీ శంకరాచార్య ధ్వజం వల్ల ఉత్తేజం పొందానంటున్న ఆయనకు మరో విషయం చెప్పాలి.

# పన్ను ప్రోత్సాహకాలివ్వాలి

### దేశీయంగా బట్టల తయారీకి ఊతమివ్వండి

### రాబోయే బడ్జెట్‌పై ఏఈపీసీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, రాబోయే బడ్జెట్‌లో పన్ను ప్రోత్సాహకాలివ్వాలని దుస్తుల ఎగుమతిదారుల సంఘం ఏఈపీసీ బుధవారం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. దేశంలో బట్టల తయారీకి మద్దతునిచ్చేలా, ఎగుమతులు పెరిగేలా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)లో ఒకే శ్లాబ్, వడ్డీ రాయితీల పెంపు వంటి నిర్ణయాలు తీసుకోవాలని అప్పారెల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (ఏఈపీసీ) విజ్ఞప్తి చేసింది. ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలోనే ఆయా రంగాల నుంచి డిమాండ్లు, విజ్ఞప్తులు, ప్రతిపాదనలు వస్తున్నాయి. ఇందులో భాగంగానే పర్యావరణ, సామాజిక, కార్పొరేట్ గవర్నెన్స్ (ఈఎస్‌జీ)తోపాటు ఇతరత్రా అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలు, నిబంధనల్ని ఆచరిస్తున్న దుస్తుల తయారీదారులకు పన్ను ప్రోత్సాహకాల్ని కల్పించాలని ఏఈపీసీ కోరింది. అలాగే స్వదేశీ ఉత్పత్తుల బ్రాండింగ్, మార్కెటింగ్‌కు బడ్జెట్‌లో నిధుల్ని కేటాయించాలనీ విన్నవించింది. 'ఎగుమతిదారులకు అధిక వడ్డీరేట్ల వల్ల మూలధనం సమకూర్చుకోవడం చాలా కష్టంగా మారుతున్నది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్‌ఎంఈ)లతోపాటు పెద్ద సంస్థలకూ రుణాలపై వడ్డీరేట్లను తగ్గించాలి' అని ఏఈపీసీ డిమాండ్ చేసింది. అంతేగాక చేనేత వస్త్రాలన్నింటిపైనా జీఎస్టీని 5 శాతానికే పరిమితం చేయాలన్నది. ఫైబర్, యార్న్, ఫ్యాబ్రిక్‌పై ఇప్పుడు జీఎస్టీ రేట్లు వరుసగా 18, 12, 5 శాతంగా ఉన్నాయి. వీటన్నిటిపై 5 శాతమే జీఎస్టీ ఉండాలని ఏఈపీసీ ప్రధాన కార్యదర్శి మిథిలేశ్వర్ థాకూర్ కోరుతున్నారు.

స్పేస్ ఇండస్ట్రీ నుంచి..

రక్షణ రంగ పరిశ్రమలతో సమానంగా ఉదార విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) విధానాన్ని కోరుతున్నది దేశీయ అంతరిక్ష పరిశ్రమ. వచ్చే బడ్జెట్‌లో ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలనూ (పీఎల్‌ఐ) ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నది. అలాగే శాటిలైట్లు, లాంచ్ వెహికిల్స్, గ్రౌండ్ ఎక్విప్‌మెంట్ తయారీకి జీఎస్టీ మినహాయింపుల్నీ ఇండియన్ స్పేస్ అసోసియేషన్ అడుగుతున్నది. ఎక్స్‌టర్నల్ కమర్షియల్ బారోయింగ్స్‌కు తక్కువ వడ్డీరేట్లు ఉండాలని, శాటిలైట్ రంగానికి పన్నుల్ని 10 శాతం నుంచి 2 శాతానికి దించాలనీ చెప్తున్నది. 'భారతీయ స్పేస్ ఇండస్ట్రీలోని సంస్థలు ఒక్క శాతం ఎఫ్‌డీఐ కోసం కూడా ప్రభుత్వం నుంచి అనుమతులు పొందాలంటే నెలల తరబడి వేచి చూడాల్సి వస్తున్నది. కానీ రక్షణ రంగ సంస్థలు 74 శాతం ఎఫ్‌డీఐని ఆటోమేటిక్ మార్గం గుండానే అందుకుంటున్నాయి' అని బెంగళూరుకు చెందిన స్టార్టప్ కంపెనీ పిక్సెల్ వ్యవస్థాపక సీఈవో అవైస్ అహ్మద్ అంటున్నారు. దేశీయ స్పేస్ పరిశ్రమ అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నదని, పన్నులపరమైన ఇబ్బందులూ ఉన్నాయని, వాటికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందంటూ ఇండియన్ స్పేస్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్.. లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) ఏకే భట్ అంటున్నారు. కాగా, 2033 నాటికి స్పేస్ ఎకానమీ 44 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా.

# టెక్ మహీంద్రాకు టెలికం దెబ్బ




## 61 శాతం క్షీణించిన లాభం

న్యూఢిల్లీ,

దేశీయ ఐటీ కంపెనీ టెక్ మహీంద్రాకు కీలక రంగమైన టెలికం వెర్టికల్ నుంచి ఆదాయం గణనీయంగా తగ్గడంతో నిరుత్సాహక ఫలితాలు వెల్లడించింది. 2023-24 క్యూ3లో కంపెనీ లాభం అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 61 శాతం క్షీణించి రూ.510 కోట్లకు తగ్గింది. ఆదాయం సైతం 5 శాతం తగ్గుదలతో రూ.13,101 కోట్ల వద్ద నిలిచింది. మార్కెట్ అంచనాలకంటే లాభం తగ్గినప్పటికీ, ఆదాయం పెరిగింది. అలాగే క్యూ2తో పోలిస్తే ఆదాయం 3.2 శాతం, నికరలాభం 1.8 శాతం చొప్పున మెరుగుపడింది. అయితే కంపెనీ సాధించిన కొత్త కాంట్రాక్టులు క్యూ2కంటే క్యూ3లో 640 మిలియన్ డాలర్ల నుంచి 381 మిలియన్ డాలర్లకు తగ్గాయి. టెక్ మహీంద్రాకు అత్యధిక ఆదాయాన్ని సమకూర్చే టెలికం, మీడియా వెర్టికల్స్ ఆదాయం 2022-23 క్యూ3తో పోలిస్తే 13.4 శాతం పడిపోయింది. త్రైమాసికంవారీగా ఈ తగ్గుదల 0.3 శాతం. టెక్నాలజీ వెర్టికల్ ఆదాయం 3 శాతం, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసుల వెర్టికల్ ఆదాయం 8 శాతం చొప్పున తగ్గాయి. 2023 డిసెంబర్ క్వార్టర్‌తో పోలిస్తే ఇబిటా మార్జిన్ 12 శాతం నుంచి 5.4 శాతానికి క్షీణించగా, త్రైమాసికంవారిగా 70 బేసిస్ పాయింట్ల మేర పెరిగింది. కంపెనీ నగదు నిల్వలు రూ.6,515 కోట్ల నుంచి రూ.7,012 కోట్లకు పెరిగాయి.

## క్యాంపస్‌లకు వెళ్తాం

ఇతర ఐటీ కంపెనీల్లానే టెక్ మహీంద్రా నుంచి కూడా ఉద్యోగుల వలసలు తగ్గాయి. క్యూ3లో వలసల రేటు 10 శాతానికి దిగింది. క్యూ2లో ఇది 11 శాతం. కంపెనీ మొత్తం ఉద్యోగుల సంఖ్య కూడా 4 వేలకుపైగా తగ్గి 1,46,250కు చేరింది. బీపీఎం విభాగం కార్యకలాపాలు తగ్గినందున, ఉద్యోగుల సంఖ్యలో తగ్గుదల ఏర్పడిందని కంపెనీ కొత్త సీఈవో మిలింద్ జోషి చెప్పారు. ఈ ఏడాది కంపెనీ క్యాంపస్ రిక్రూట్‌మెంట్లు జరుపుతుందని, ఫ్రెషర్స్‌ను తీసుకుంటామని వెల్లడించారు.

# సిద్ధమవుతున్న టాయ్స్ పార్క్

### కంపెనీల కోసం ప్లాట్ల అభివృద్ధి

### త్వరలో ప్రారంభానికి సన్నాహాలు

హైదరాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపూర్‌లో ఏర్పాటు చేస్తున్న బొమ్మల తయారీ పార్క్ ప్రారంభానికి సిద్ధమవుతున్నది. ఇప్పటికే దేశ, విదేశాల్లోని 16 ప్రఖ్యాత కంపెనీలకు ఇందులో స్థలాలను కేటాయించారు. మరిన్ని సంస్థలకూ ప్లాట్లు ఇవ్వనున్నారు. ఈ క్రమంలో మౌలిక సదుపాయాల కల్పన పనులు పూర్తయిన వెంటనే పార్క్‌ను ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం దండు మల్కాపూర్‌లోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా (ఎంఎస్‌ఎంఈ) గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలోనే ఈ బొమ్మల తయారీ పార్క్ కోసం 106 ఎకరాలు కేటాయించిన విషయం తెలిసిందే. అందులో రహదారులు, బహిరంగ స్థలంపోగా మిగిలిన స్థలంలో 196 ప్లాట్లను అభివృద్ధి చేస్తున్నారు. ఇప్పటివరకు 32 ఎకరాల్లో ప్లాట్లను 16 కంపెనీలకు కేటాయించారు. ఈ పార్క్‌తో సుమారు రూ.200 కోట్ల పెట్టుబడులు, దాదాపు 25,000 ఉద్యోగాలు వస్తాయని అంచనా.

ముందుచూపుతో..

దేశీయ మార్కెట్‌లో లభిస్తున్న వివిధ రకాల బొమ్మల్లో అత్యధికం చైనా నుంచి దిగుమతి అవుతున్నవే. ఈ నేపథ్యంలో ముందుచూపుతో తెలంగాణను బొమ్మల తయారీకి కేంద్రంగా తీర్చిదిద్దాలని గత కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఎక్కడా లేనివిధంగా 106 ఎకరాల్లో టాయ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పార్క్‌కు అంకురార్పణ చేసింది. ప్రస్తుతం బొమ్మల తయారీ రంగం ఎంతో విస్తరించింది. గతంలో మాదిరి కేవలం చెక్క బొమ్మలకు పరిమితం కాకుండా ప్లాస్టిక్ టాయ్స్, సాఫ్ట్ టాయ్స్, స్టెమ్ టాయ్స్, రోబోటిక్ అండ్ ఎలక్ట్రానిక్ టాయ్స్, నాన్-టాక్సిక్ టాయ్స్, ఉడెన్ అండ్ ట్రెడిషనల్ టాయ్స్, మాంటెస్సోరీ అండ్ ఎడ్యుకేషనల్ టాయ్స్ తదితర అనేక రకాల బొమ్మలు తయారవుతున్నాయి. పిల్లలకు విద్యను, విజ్ఞానాన్ని అందించేందుకు కూడా బొమ్మలను వినియోగిస్తున్నారు. దీంతో బొమ్మల తయారీకి విస్తృత అవకాశాలున్నాయని, దేశంలో మంచి మార్కెట్ కూడా ఉందని అధికారులు చెప్తున్నారు.

# కోలుకున్న స్టాక్ మార్కెట్లు

### నష్టాల నుంచి లాభాల వైపు సూచీల పయనం

### సెన్సెక్స్ 690, నిఫ్టీ 215 పాయింట్లు వృద్ధి

### ఆకట్టుకున్న మెటల్, కమోడిటీ షేర్లు

ముంబై,

దేశీయ స్టాక్ మార్కెట్లు కోలుకున్నాయి. వరుస నష్టాల నుంచి తేరుకుని బుధవారం లాభాలను అందుకున్నాయి. మెటల్, కమోడిటీ, టెలికం షేర్లు మదుపరులను ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 689.76 పాయింట్లు లేదా 0.98 శాతం పుంజుకొని 71వేల స్థాయికి ఎగువన 71,060.31 వద్ద ముగిసింది. అయితే ఒకానొక దశలో 71,149.61 పాయింట్ల స్థాయికి ఎగిసిన సూచీ.. మరో దశలో 70,001.60 పాయింట్లకు పడిపోయింది. నిజానికి ఉదయం ఆరంభంలో మార్కెట్లు నష్టాల్లోనే మొదలయ్యాయి. సెన్సెక్స్ 316.75 పాయింట్లు క్షీణించింది. కానీ ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణ నుంచి పెట్టుబడుల వైపు మళ్లడంతో పరిస్థితి మెరుగైంది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 215.15 పాయింట్లు లేదా 1.01 శాతం ఎగబాకి 21,453.95 వద్ద స్థిరపడింది. ఉదయం 60.70 పాయింట్లు కోల్పోయింది.

## సెన్సెక్స్ షేర్లలో..

టాటా స్టీల్ 3.77 శాతం, హెచ్‌సీఎల్ టెక్ 3.62 శాతం చొప్పున లాభపడ్డాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్ 3.60 శాతం, పవర్‌గ్రిడ్ 3.34 శాతం చొప్పున పెరగగా, టెక్ మహీంద్రా, హిందుస్థాన్ యునీలివర్, బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లూ పెరిగాయి. మంగళవారం భారీగా నష్టపోయిన జీ షేర్లు 6.70 శాతం పెరిగాయి. రంగాలవారీగా మెటల్ సూచీ 3.57 శాతం, టెలికమ్యూనికేషన్స్ 3.21 శాతం, చమురు-గ్యాస్ 2.17 శాతం, కమోడిటీస్ 2.06 శాతం, ఎనర్జీ సూచీ 1.95 శాతం ఎగిశాయి. ఇక బీఎస్ఈ మిడ్‌క్యాప్ 1.71 శాతం, స్మాల్‌క్యాప్ 1.72 శాతం చొప్పున ఎగిశాయి.

## గ్లోబల్ మార్కెట్లలో..

ఆసియా మార్కెట్లలో జపాన్ 0.80 శాతం నష్టపోతే, హాంకాంగ్ 3.56 శాతం, చైనా 1.80 శాతం మేర పెరిగాయి. ఐరోపా మార్కెట్లలో జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్ సూచీలూ లాభాల్లోనే కదలాడాయి. కాగా, విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) మంగళవారం రూ.3,115.39 కోట్ల పెట్టుబడుల్ని దేశీయ మార్కెట్ల నుంచి వెనక్కి తీసుకున్నారు. గత శనివారం, ఈ మంగళవారాల్లో అటు సెన్సెక్స్, ఇటు నిఫ్టీ భారీగా నష్టపోయిన విషయం తెలిసిందే. మంగళవారం ఒక్కరోజే బీఎస్ఈలో నమోదైన సంస్థల మార్కెట్ విలువ రూ.8.50 లక్షల కోట్లు హరించుకుపోయిన సంగతీ విదితమే. నాడు సెన్సెక్స్ 1,053.10 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ కూడా 330.15 పాయింట్లు దిగజారింది.



# విశ్వ వేదికపై రాజనీతిజ్ఞుడి ప్రసంగం

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం అనతికాలంలోనే కేసీఆర్ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలు, సాధించిన బహుముఖాభివృద్ధి, పారిశ్రామిక పురోగతి ప్రపంచాన్ని ఆకర్షించాయి. విధానాల రూపకల్పనలో కేసీఆర్ ప్రత్యేక పంథాను అనుసరించడం వల్ల కొత్త రాష్ట్రం ఏర్పడ్డ ఏడాదిలోనే పలు విదేశీ సంస్థలు తెలంగాణవైపు చూశాయి. అనేక దేశాలు, అంతర్జాతీయ వేదికల నుంచి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు ఆహ్వానాలు అందాయి. ప్రపంచ ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేసే స్విట్జర్లాండ్‌లోని ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) వాటిలో ఒకటి.తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యల గురించి వివరిస్తూనే ప్రపంచ దేశాలకు భారతదేశం మార్గదర్శకంగా నిలుస్తున్నదనే విషయాన్ని చాలా విస్పష్టంగా చెప్పారు. ప్రపంచంలోని అనేక ఆర్థిక వ్యవస్థలు అయోమయంలో, ద్రవ్యోల్బణం దిశగా పయనిస్తూ, దిక్కుతోచని స్థితిలో ఉన్నప్పటికీ భారతదేశం మాత్రం అలా లేదని, నిలకడైన ఆర్థికాభివృద్ధితో దూసుకుపోతున్నదని సగర్వంగా ప్రకటించారు. భారతదేశ సమాఖ్య స్ఫూర్తిని కూడా అత్యద్భుతంగా వివరించారు. ఆయన ప్రసంగం ఇలా సాగింది.'భారతదేశంలో రాష్ట్రాలది కీలక పాత్ర. ఈ విషయాన్ని గమనించిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు చాలా విధులు, నిధులు, అధికారాలు, బాధ్యతలు అప్పగించింది. గతంలో ఉండే ప్రణాళికా సంఘం స్థానంలో రాష్ట్రాలకు ఎక్కువ భాగస్వామ్యం కలిగిస్తూ నీతి ఆయోగ్ అనే వ్యవస్థ ఏర్పాటైంది. ప్రధానమంత్రి అధ్యక్షుడిగా ఉండే నీతి ఆయోగ్‌లో ముఖ్యమంత్రులందరూ సభ్యులు. దీన్ని మేము 'టీమ్ ఇండియా'గా పిలుస్తున్నాం. నీతి ఆయోగ్ వేదికగా మేమంతా దేశ స్థూలాభివృద్ధికి, రాష్ట్రాల పురోగతికి కావాల్సిన కార్యాచరణను రూపొందిస్తాం. సమాఖ్య వ్యవస్థ కలిగిన భారతదేశం లాంటి దేశాల్లో రాష్ట్రాలది చాలా ముఖ్యమైన పాత్ర. మా రాష్ట్రం విషయాన్నే తీసుకుంటే, దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఇటీవలే ఏర్పడింది. కొత్త రాష్ట్రం అయినప్పటికీ మేము అద్భుతమైన పారిశ్రామిక విధానాన్ని తీసుకొచ్చాం.

దీనికోసం రాష్ట్ర శాసనసభలో చట్టం చేశాం. రెండు వారాల్లోనే పరిశ్రమలకు అనుమతులిచ్చే విధానాన్ని తీసుకొచ్చాం. పెట్టుబడిదారులు పారిశ్రామిక అనుమతులు పొందడం మా రాష్ట్రంలో ఓ హక్కు. ఇప్పటికే ఈ విధానం ద్వారా కేవలం మూడు నెలల వ్యవధిలోనే 56 కంపెనీలకు అనుమతులిచ్చాం. వీటి ద్వారా దాదాపు రూ.12,000 కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. ఇది దేశాభివృద్ధికి దోహదపడే అంశం. రాష్ట్రాలు ప్రగతిశీల నిర్ణయాలు తీసుకుంటే దేశం ముందుకుపోతుంది. ఇది ప్రపంచానికి భారతదేశ వైఖరిని వెల్లడిస్తున్నది. భారతదేశం పెద్ద సంఖ్యలో వినియోగదారులున్న దేశం మాత్రమే కాదు, ఎగుమతులకు ఎక్కువ అవకాశం ఉన్న దేశమని నేను కచ్చితంగా చెప్పగలను. మా దేశం చాలా నిలకడగా పురోగమిస్తున్నది. ఈ పయనం కచ్చితంగా ఇలాగే సాగుతుంది. ముఖ్యమంత్రిగా గుజరాత్‌ను అభివృద్ధి పథంలో నడిపిన సంస్కరణాభిలాషి అయిన ప్రధానమంత్రి మాకున్నారు' అని తన ప్రసంగంలో తెలిపారు.1500 మంది ప్రతినిధుల సమక్షంలో, అతి తక్కువ సమయంలో, చాలా సూటిగా భారతదేశ ప్రగతిపథాన్ని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. తెలంగాణ ఎదుగుతున్న తీరును వివరించారు. తాను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినప్పటికీ పొరుగు దేశం వెళ్లినప్పుడు భారతీయ పౌరుడిలాగానే మెలగాలని నిర్ణయించుకుని, అందుకు తగ్గట్టుగా ఆయన వ్యవహరించారు. మన దేశం, తెలంగాణ గురించి మాత్రమే కాదు.. చైనా నుంచి మొదలుకుని ప్రపంచ దేశాల ఆర్థిక గమనం గురించి కూడా ముఖ్యమంత్రిగా కేసీఆర్ తన అభిప్రాయాలను వెల్లడించారు. తన ప్రసంగంలో భారతదేశ గొప్పతనాన్ని, తెలంగాణ రాష్ట్ర ప్రాముఖ్యాన్ని, పురోగతిని వివరించిన కేసీఆర్.. మంచి ఎక్కడున్నా స్వీకరించే గుణం తమకున్నదని చాటిచెప్పారు. చైనా నుంచి కూడా నేర్చుకుంటామనే సంకేతాలిచ్చారు. దేశంపై, ప్రపంచంపై తనకున్న అభిప్రాయాలను చెప్పే క్రమంలో కేసీఆర్ ఎక్కడా తొట్రుపాటుకు కానీ, మొహమాటానికి కానీ పోలేదు. ఉన్నదున్నట్టు కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు.'హైదరాబాద్ నగరంలో మౌలిక వసతులను కల్పిస్తున్నాం. అత్యుత్తమ పారిశ్రామిక విధానాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నాం. అందుకు చాలా నిధులు ఖర్చు చేస్తున్నాం. భారత్ పెట్టుబడులకు అనువైన దేశం. మా దేశంలో ఎక్కడైనా, ముఖ్యంగా పెట్టుబడులు పెట్టేందుకు తెలంగాణ రాష్ట్రానికి రావాలని కోరుతున్నాను. పరిశ్రమల స్థాపనకు కావాల్సిన, అందుకు సరిపడా భూమి మా రాష్ట్రంలో అందుబాటులో ఉన్నది. మా రాష్ట్రంలో అమల్లో ఉన్న పారిశ్రామిక విధానాన్ని మించినది ప్రపంచంలో మరెక్కడా లేదని చెప్పగలను. ప్రపంచంలో చాలా చోట్ల సింగిల్ విండో విధానాలు ఉన్నప్పటికీ, మా రాష్ట్రంలో వాటన్నిటికీ భిన్నంగా ఊచలు లేని (విత్‌ఔట్ గ్రిల్స్) ఏక గవాక్ష విధానం అమల్లో ఉన్నది. పరిశ్రమల స్థాపనకు కావాల్సిన అనుమతుల మంజూరులో జాప్యం జరిగితే సంబంధిత అధికారిదే బాధ్యత. వారిపై క్రమశిక్షణ చర్యలు కూడా ఉంటాయి. అనుమతులు పొందడం పారిశ్రామికవేత్తల హక్కుగా విధానాన్ని రూపొందించాం. నిర్దేశిత గడువులోగా కారణం చెప్పకుండా అనుమతులు ఇవ్వని పక్షంలో సంబంధిత పారిశ్రామికవేత్త అనుమతి లభించినట్టే భావించి ముందుకు సాగవచ్చు. భారత దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టాలని ప్రపంచ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నాను. కలిసికట్టుగా ముందుకు సాగుదాం అని విజ్ఞప్తి చేస్తున్నాను' అని తన ప్రసంగాన్ని కేసీఆర్ ముగించారు.దేశం అభివృద్ధి చెందడమంటే, ఆ దేశంలోని పేదల స్థితిగతుల్లో మార్పులు రావడం అని కేసీఆర్ 'ప్రపంచ ఆర్థిక వేదిక' సాక్షిగా తేల్చిచెప్పారు. ఆయిల్ ధరల్లో తగ్గుదల వచ్చినందున ఆ అవకాశాన్ని పేదల కోసం ఉపయోగించుకోవాలనే సందేశాన్ని కూడా కేసీఆర్ భారత ప్రభుత్వానికి పంపినట్టయింది. పేదల ఆత్మగౌరవాన్ని కాపాడటమే అభివృద్ధి లక్ష్యంగా మారాలని ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. పేద ప్రజల సంక్షేమం గురించి తెలంగాణ ఆలోచిస్తున్నదని, ప్రపంచం కూడా అలాగే ఆలోచించాలని కేసీఆర్ తేల్చిచెప్పారు.



# మహో వివాదానికి ముగింపు!



జన్మభూమి అయోధ్యలో రామ్‌లల్లా 'విరాజ్‌మాన్' కావడం దేశ ప్రజలందరికీ పెద్దపండుగ. ముఖ్యంగా రామభక్తులు, హిందువుల్లో ఉత్సాహం మిన్నంటుతున్నది. దేశవ్యాప్తంగా ఊరూరా రామోత్సవాలు అంగరంగ వైభవంగా జరగడం మనం చూశాం. దేశాన్ని శతాబ్దాల పాటు కుదిపేసిన ఒక మహావివాదం అయోధ్యలో ఆలయ నిర్మాణంతో ఓ కొలిక్కి వచ్చినట్టయింది. అయోధ్య సమస్యకు పరిష్కారంతో దేశవ్యాప్తంగా ఇక సయోధ్య నెలకొంటుందని ఆశించడంలో తప్పులేదు. ఈ సందర్భంగా రామరాజ్యం అనే మాట పదేపదే వినిపిస్తున్నది. నిజానికి ఆ మాటను పదేపదే ఉచ్చరించిన మహాత్ముడు 'రఘుపతి రాఘవ రాజారాం.. ఈశ్వర్ అల్లా తేరేనామ్' అని ప్రార్థించేవారు. దీనినే స్ఫూర్తిగా తీసుకొని దేశపెద్దలు మతసామరస్యం బలంగా వేళ్లూనుకునేందుకు కృషి చేయాలి. రామరాజ్యం అంటే ప్రజలను చల్లగా చూసే పాలన అనే భావన ఈ దేశంలో నాటుకుపోయింది. అది నిజం కావాలని దేశం వెయ్యికండ్లతో ఎదురుచూస్తున్నది. రాము నికి అయోధ్యలో ఆలయం నిర్మితమవడం అనేది కొంచెం ముందూవెనుకా జరగాల్సిన పనే. నిజానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సామరస్యంగా ఈ సమస్య ఎప్పుడో పరిష్కారం అయి ఉండాల్సింది. కానీ, కొన్ని చారిత్రక కారణాల వల్ల అది జరగలేదు. ఫలితంగా అదొక వివాదమై కూర్చున్నది. విభజన నరమేధం నేపథ్యంలో స్వాతంత్ర్యం రావడం వంటి కారణాల వల్ల ఈ సమస్యను అప్పటి పాలకులు పెద్దగా పట్టించుకోలేదు. పైగా వైషమ్యాలకు దారి తీస్తుందని కూడా వారు భావించి ఉండవచ్చు. గత 30 ఏండ్లుగా అయోధ్య వివాదం ప్రముఖంగా ముందుకురావడం, రాజకీయాల్లో నిర్ణయాత్మక అంశంగా మారడం చరిత్ర. ఇటీవల కొందరు మైనారిటీ మేధావులు అంటున్నట్టు కొద్దిలో తేలాల్సిన సమస్య సర్దుబాట్లు జరగని కారణంగా బిగదీసుకుపోయింది. మొత్తం మీద సర్వోన్నత న్యాయస్థానం జోక్యంతో సమస్య ఓ కొలిక్కి వచ్చి వివాదాల టెంటులోంచి రామచంద్రుడు బయటపడి భవ్యమైన కోవెలలోకి చేరడం అందరికీ సంతోషం కలిగించే విషయమే. బాలరాముని చల్లని చూపులు దేశానికి శాంతి, సౌభాగ్యాలు తేవాలని అందరం కోరుకుందాం. అయోధ్య ఆలయం-రామయ్య ఒక ఆధ్యాత్మిక అంశం, భక్తి భావన.

అయితే గుడిలో రామయ్య కొలువుదీరిన వేళ అక్కడ జరిగిన ప్రసంగాల్లో రాజకీయం తొంగిచూడటం అంత సబబుగా అనిపించలేదు. ఆధ్యాత్మికం వేరు, రాజకీయం వేరు. ప్రజలు కోరుకున్నది రాముడిని, రాజకీయాలను కాదు. గుడి చుట్టూ అల్లుకున్న నినాదాలకు, వివాదాలకు కాలం చెల్లిందని అర్థం చేసుకోవాలి. అభివృద్ధిపై దృష్టి సారించి అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషిచేస్తేనే అది నిజమైన రామరాజ్యం అవుతుంది. ఇందుకు ముందుగా చేయాల్సింది దేశంలో బుసలు కొడుతున్న విద్వేషాలను పాతిపెట్టడం. మనిషిని మనిషి హింసించే అమానుషత్వాన్ని పారదోలడం. 'అన్నదమ్ముల వలెను జాతులు మతములన్నియు మెలగవలెనోయ్' అన్న కవివాక్కులు నిజం కావాల్సిన తరుణమిది. పేదలను దరిద్ర నారాయణులని దైవభావంతో చూసే సంస్కారం మనది. మానవసేవే మాధవసేవ అని నమ్మిన రోజే నిజమైన రామరాజ్యం సాకారమైనట్టు!

# స్ఫూర్తిదాయక జననేత కర్పూరీ ఠాకూర్

బడుగు, బలహీన వర్గాల కోసం తన జీవితమంతా పోరాటం చేసిన ఓబీసీ నాయకుడు కర్పూరీ ఠాకూర్. ఆయనకు జన నాయక్ అనే పేరు కూడా ఉంది. బీహార్ రాష్ట్రానికి రెండుమార్లు ముఖ్యమంత్రిగా సేవలందించారు. తన హయాంలోనే బీహార్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేశారు. బీహార్‌లోని వెనుకబడిన ప్రాంతాల్లో ఆయన పేరు మీద అనేక పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత ఆయనది.లాలూ ప్రసాద్ యాదవ్, రాం విలాస్ పాశ్వాన్, దేవేంద్ర ప్రసాద్ యాదవ్, నితీష్ కుమార్ వంటి ప్రముఖ నేతలు ఆయనకు శిష్యులంటేనే కర్పూరీ ఠాకూర్ రాజకీయ జీవితం ఎంతటి ఆదర్శవంతమో అర్థం అవుతున్నది. అనేకమంది నేతలకు ఆదర్శప్రాయుడైన కర్పూరీ ఠాకూర్ శత జయంతిని నేడు మనం జరుపుకొంటున్నాం. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారతరత్న ప్రకటించి గౌరవించింది.ఓబీసీల సంక్షేమం, సాధికారత కోసం అహర్నిశలు శ్రమించిన నేత జన నాయక్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్. ఓబీసీల గొంతుకగా జీవితాంతం పోరాడిన ఆయన మండల్ కమిషన్ సిఫారసులకు ఆద్యుడు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఓబీసీలకు 26 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కీలకపాత్ర పోషించారు. బీహార్‌లో 1.6 శాతం మాత్రమే జనాభా ఉన్న సామాజికవర్గంలో పుట్టినప్పటికీ రాష్ట్ర రాజకీయాలను శాసించిన జననాయక్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. తన రాజకీయ జీవితంపై ఠాకూర్ ప్రభావం ఉందని నితీశ్ కుమార్ ఎప్పుడూ చెప్తుంటారు.1977లో రెండోసారి ముఖ్యమంత్రిగా బీహార్లో జనతా పార్టీ ప్రభుత్వానికి నాయకత్వం వహించిన ఠాకూర్ 1978లో కొత్త రిజర్వేషన్ విధానాన్ని ప్రవేశపెట్టారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు ప్రభుత్వ ఉద్యోగాలలో 24 శాతం కోటా ఉండగా, రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులకు 26 శాతం రిజర్వేషన్లను కల్పించారు. ఈ రిజర్వేషన్లలో అనుబంధంగా అత్యంత వెనుకబడిన తరగతులకు 12 శాతం, తక్కువ వెనుకబడిన తరగతులకు 8శాతం, మహిళలకు 3 శాతం, ఆర్థికంగా వెనుకబడిన వారికి 3 శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఈ రిజర్వేషన్ విధానమే 'కర్పూరీ ఠాకూర్ ఫార్ములా'గా ప్రసిద్ధి చెందింది.

1924 జనవరి 24న బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లా పితౌజియా గ్రామంలో మంగలి (నాయి) కుటుంబంలో కర్పూరీ ఠాకూర్ జన్మించారు. 1938లో తన ఊరికి దగ్గరలో ప్రాంతీయ కిసాన్ సమ్మేళన్‌లో ప్రసంగించేందుకు వచ్చిన సోషలిస్ట్ ఆచార్య నరేంద్రదేవ్ దృష్టిలో పడ్డారు. తన ప్రసంగాలతో కాలక్రమేణా యువత, విద్యార్థులలో ఠాకూర్ ఆదరణ పొందారు. డిగ్రీ చదువుతుండగానే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు జైలు శిక్ష అనుభవించారు. 1942 నుంచి 1945 వరకు జైలులో ఉన్నారు. బీఏ డిగ్రీ పూర్తి చేయకుండానే చదువు మానేశారు. ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్‌లో చురుకైన సభ్యుడిగా ఉంటూ స్వగ్రామంలో యువజన కార్యకలాపాలను నిర్వహించారు.

జైలులో ఉన్నప్పుడే కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీతో అనుబంధం పెంచుకున్నారు. జైలు నుంచి విడుదలైన తర్వాత పార్టీకి పూర్తిగా అంకితం అయ్యారు. స్వాతంత్ర్యం వచ్చాక సోషలిస్టు ఉద్యమానికి నాయకత్వం వహించిన రామ్ మనోహర్ లోహియా, జయప్రకాష్ నారాయణ్‌ల ప్రేరణతో 1948లో కాంగ్రెస్ పార్టీని వదిలి సోషలిస్ట్ పార్టీలో చేరారు. లోహియా స్థాపించిన సంయుక్త సోషలిస్ట్ పార్టీకి అధ్యక్షుడిగా చాలాకాలం పని చేసి జీవిత చరమాంకం వరకు నిబద్ధత కలిగిన సోషలిస్టుగా కొనసాగారు. 1957లో ఆర్‌ఎల్ చందాపురి తన బీహార్ స్టేట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్‌ను లోహియా సోషలిస్ట్ పార్టీలో విలీనం చేసిన తర్వాత, 1959లో లోహియా మద్దతుదారులు ప్రభుత్వ ఉద్యోగాలలో 60% రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానాన్ని ఆమోదించారు. దీంతో సోషలిస్ట్ రాజకీయాల ప్రధాన ఎజెండాగా రిజర్వేషన్ మారింది.1960లో టాటా కంపెనీ కార్మికుల సమ్మెకి మద్దతు తెలిపారు. 1970 లో టెల్కో కార్మికుల ఉద్యమాన్ని నడిపి 28 రోజులు జైలు జీవితం గడిపారు. ఆమరణ నిరాహార దీక్ష చేశారు. అప్పుడే అతను జననాయక్‌గా పేరొందారు. 1952లో బీహార్ శాసనసభకు ఠాకూర్ ఎన్నికయ్యారు. అక్కడి నుంచి 1988 ఫిబ్రవరి 27లో మరణించే వరకు ఆయన రాజకీయాల్లో వెనుదిరిగి చూడలేదు. ఈ క్రమంలో 1970-1971లో మొదటిసారి, 1977-1979 మధ్య మరోసారి బీహార్ ముఖ్యమంత్రిగా సేవలందించారు. అంతకుముందు ఉప ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా విధులు నిర్వర్తించారు. మెట్రిక్యులేషన్ పరీక్షల్లో ఆంగ్లం పాస్ కావడం తప్పనిసరి కాదనే సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని వేలాది మంది విద్యార్థుల చదువులు అక్కడితోనే ఆగిపోకుండా చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్న మొదటి పర్యాయంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో, కాంట్రాక్టుల్లో నిరుద్యోగ ఇంజనీర్లకు ప్రాధాన్యత ఇచ్చారు. బీహార్ ముఖ్యమంత్రిగా రెండోసారి రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టారు. సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేశారు.ఠాకూర్ పాలన రాష్ట్రంలోని ఆధిపత్య కులాలకు మింగుడుపడలేదు. ఠాకూర్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి దింపడం ద్వారా జనతా పార్టీకి చెందిన అగ్రవర్ణ సభ్యులు రిజర్వేషన్ విధానాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నించారు. దళిత ఎమ్మెల్యేలను దూరం చేసేందుకు, దళితుడైన రామ్ సుందర్ దాస్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రతిపాదించారు. దాస్, ఠాకూర్ ఇద్దరూ సోషలిస్టులు అయినప్పటికీ, ఠాకూర్‌తో పోలిస్తే దాస్ మితవాద, అనుకూలమైన వ్యక్తి. ఠాకూర్ రాజీనామా చేయగా దాస్ 1979లో ముఖ్యమంత్రి అయ్యారు.1980లో నేషనల్ యూనియన్ ఆఫ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ సంస్థని స్థాపించారు. 110 మంది పార్లమెంట్ సభ్యుల మద్దతు కూడగట్టి మండల్ కమిషన్ నివేదికను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. 1982లో 5 లక్షల మంది సంతకాలు సేకరించి, నివేదిక అమలు అయ్యేలా చూడాలని అప్పటి రాష్ట్రపతి జైల్‌సింగ్‌కి ఆయన విన్నవించారు.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

www.aakshitha.com

సినిమా CINEMA


# కమల్‌హాసన్ 'థగ్‌లైఫ్' ప్రారంభం

అగ్ర నటుడు కమల్‌హాసన్ కథానాయకుడిగా ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తున్న 'థగ్‌లైఫ్' చిత్రం బుధవారం చెన్నైలో ప్రారంభమైంది. దాదాపు 36 సంవత్సరాల విరామం తర్వాత ఈ లెజెండ్స్ ఇద్దరూ కలిసి పనిచేయడం విశేషం. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'నాయకుడు' (1987) క్లాసిక్ చిత్రంగా



నిలిచిపోయింది. దీంతో 'థగ్ లైఫ్' సినిమా ప్రకటన రోజు నుంచే సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచింది. బుధవారం షూటింగ్ ప్రారంభమైనట్లు చిత్ర బృందం ఓ వీడియోను షేర్ చేసింది. ఈ పాన్ ఇండియా చిత్రంలో దుల్కర్ సల్మాన్, జయం రవి, గౌతం కార్తిక్, జోజు జార్జ్, త్రిష, ఐశ్వర్య లక్ష్మీ ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్: రవి కె చంద్రన్, సంగీతం: ఏ.ఆర్.రెహమాన్, ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్, నిర్మాణ సంస్థలు: రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, నిర్మాతలు: కమల్‌హాసన్, మణిరత్నం, ఆర్.మహేంద్రన్, శివ అనంత్, రచన-దర్శకత్వం: మణిరత్నం.



# డేటింగ్‌లో ఉన్నది నిజమే కానీ..


గత సంవత్సరం వరుస సినిమాలతో తెరపై సందడి చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది బాలీవుడ్ హీరోయిన్ కంగనా రనౌత్. ఆ లోటును తీర్చేయడానికి త్వరలో 'ఎమర్జెన్సీ' సినిమాతో అభిమానుల ముందుకు వస్తోంది. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తూ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రమే 'ఎమర్జెన్సీ'. ఇందుకు సంబంధించిన ఓ కొత్త పోస్టర్‌ను సైతం ఆమె సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది. 'భారతదేశంలో చీకటి క్షణాల వెనుక ఉన్న కథను తెలుసుకోండి. చరిత్రలో ఎక్కువ భయపడిన, భయపెట్టిన ప్రధానమంత్రిని జూన్ 14న థియేటర్లలో చూడండి' అంటూ వ్యాఖ్యల్ని జోడించింది. ఈ సినిమాలో దివంగత ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పాత్రలో కనిపించనుంది కంగనా. ఇదిలావుండగా ఆమె తాజాగా చేసిన మరో పోస్ట్ నెట్టింట ఆసక్తికర చర్చకు దారి తీసింది. ఈజ్ మై ట్రిప్ వ్యవస్థాపకుల్లో ఒకరైన నిషాంత్ పిట్టితో తాను రిలేషన్‌లో ఉన్నట్లు వస్తున్న వార్తలపై కంగనా రనౌత్ స్పందించారు. అవన్నీ వదంతులు మాత్రమేనని కొట్టిపారేశారు. 'దయచేసి అసత్య ప్రచారం చేయకండి. ఇదే నా విన్నపం. నిషాంత్‌కి పెళ్లయింది. ఆయన వైవాహిక జీవితం సంతోషంగా ఉంది. నేను వేరే వ్యక్తితో డేటింగ్‌లో ఉన్నా. సరైన సమయం కోసం ఎదురుచూడండి. దయచేసి మమ్మల్ని ఇబ్బంది పెట్టకండి. ఇద్దరు వ్యక్తులు కలిసి ఫొటోలు దిగినంత మాత్రాన వారి గురించి ఇలా మాట్లాడటం సబబు కాదు. మళ్లీ ఇలా చేయొద్దు' అని ఆమె కోరారు. ఇటీవల ఆమె ఓ వ్యక్తితో కలిసి ముంబయి వీధుల్లో చక్కర్లు కొట్టారు. ఆ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. అతను తన హెయిర్ ట్స్టైలిస్ట్ అని సోషల్ మీడియా వేదికగా తెలిపారు.





# సంజయ్‌లీలా భన్సాలీ 'లవ్ అండ్ వార్'

బాలీవుడ్‌లో ఎన్నో జనరంజకమైన చిత్రాలను అందించారు అగ్ర దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ. కథాంశాల్లో వైవిధ్యం, మేకింగ్‌లో భారీతనంతో ఆయన చిత్రాలు ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తుంటాయి. 'లవ్ అండ్ వార్' పేరుతో బుధవారం ఆయన కొత్త చిత్రాన్ని ప్రకటించారు. ఈ సినిమాలో రణ్‌భీర్‌కపూర్, అలియాభట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలను పోషించనున్నారు. ముక్కోణపు ప్రేమకథా చిత్రమిదని సమాచారం. సంజయ్‌లీలా భన్సాలీ దర్శకత్వంలో రూపొందిన 'సావరియా' చిత్రంలో రణ్‌భీర్‌కపూర్, 'గంగూభాయి కతియావాడి'లో అలియాభట్ నటించిన విషయం తెలిసిందే. 'లవ్ అండ్ వార్' చిత్రాన్ని క్రిస్మస్ కానుకగా విడుదల చేస్తామని చిత్రబృందం పేర్కొంది. ప్రస్తుతం రణ్‌వీర్‌సింగ్ కథానాయకుడిగా సంజయ్‌లీలా భన్సాలీ 'బైజు బర్వా' అనే చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. రణ్‌భీర్‌కపూర్ కథానాయకుడిగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందిన 'యానిమల్' ఇటీవలే విడుదలైన అపూర్వ విజయాన్ని సాధించింది.



# షూటింగ్‌లో 'మిస్టర్ బచ్చన్'

స్టార్ కథానాయకుడు రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్ తో సునా హెూగా' అనేది ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. కొద్దిరోజుల క్రితమే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. తాజాగా ఒక ఇంట్రెస్టింగ్ షెడ్యూల్ కోసం సినిమా బృందం కేరళలోని కరైకుడి ప్రాంతానికి వెళ్లింది. కరైకుడి పరిసర ప్రాంతాల్లో కీలక సన్నివేశాల చిత్రీకరణ కోసం చిత్రం యూనిట్ అక్కడికి చేరుకుంది. రవితేజ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి కెమెరా: అయనంక బోస్, సంగీతం మిక్కీ జె మేయర్, నిర్మాత: టీజీ విశ్వప్రసాద్, రచన-దర్శకత్వం: హరీశ్ శంకర్.

సెల్ఫీ ఫొటోలతో కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తున్న శ్రద్ధాదాస్..

# గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



నూకల బాల్ రెడ్డి
కాంగ్రెస్ పార్టీ
సీనియర్
నాయకులు,
బచ్చన్నపేట
మండలం జనగామ జిల్లా




# మోడీ హామీలను పార్లమెంట్‌లో నిలదీస్తాం

**రెండుకోట్ల ఉద్యోగాల హామీని విస్మరించిన మోడీ**
**ఎంపిలను సస్పెండ్ చేస్తూ అప్రజాస్వామిక చర్యలు**
**విపక్ష ప్రభుత్వాలకు దర్యాప్తు సంస్థలతో బెదిరింపులు**
**ఇలాంటి వాటిపట్ల రేవంత్ రెడ్డి అప్రమత్తంగా ఉండాలి**
**పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా బూత్ కమిటీల పని**
**బూత్‌కమిటీల భేటీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**

హైదరాబాద్,



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన అన్ని హామీలపై ప్రశ్నిస్తామని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. గతంలో మోదీ గ్యారంటీ అని పత్రికలలో ప్రకటనలు ఇచ్చారు.. మరి రెండు కోట్ల ఉద్యోగాల గ్యారంటీ ఏమైంది... నల్లధనం వెనక్కు తెప్పిస్తాం అన్నాడు ఏమైందని ప్రశ్నించారు. దేశంలో ఏ ఒక్కరికీ పనులు లేకుండా మోదీ చేశారని ధ్వజమెత్తారు. పని లేకపోతే ప్రజలకు ఉపాధి ఎలా..? వారి కడుపు ఎలా నిండుతది అని ప్రశ్నించారు. మోదీ ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తున్నాం అంటూ బలహీన పరుస్తున్నాడని మల్లికార్జున్ ఖర్గే ధ్వజమెత్తారు.పార్లమెంట్‌లో సమస్యలపై మాట్లాడితే ఎంపీలను సస్పెండ్ చేస్తారని మండిపడ్డారు. గురువారం నాడు ఎల్బీ స్టేడియంలో టీపీసీసీ బూత్ లెవల కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ... మొన్న పార్లమెంట్‌లో 146 ఎంపీలను సస్పెండ్ చేశారన్నారు. మోదీ పదేళ్లుగా అన్ని సంస్థలను నాశనం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ కుట్రలను బహిర్గతం చేయాలన్నారు. మొన్న మోదీ అయోధ్యలో ఒక్కరే గర్భ గుడిలో పూజలు చేశారని.. అద్వానీ, మనోహర్ జోషిలను ఎందుకు లోపలికి రానివ్వలేదని ప్రశ్నించారు. దేశంలో దేవుడు ప్రతి ఇంట్లో ఉన్నాడు.. కానీ దేవుడు తమ దగ్గరే ఉన్నట్టు మోదీ ప్రచారం చేసుకుంటున్నాడని దుయ్యట్టారు. ఆకలి అయినవాడికి అన్నం పెట్టాలని.. ఉపాధి లేని వారికి ఉద్యోగం ఇవ్వాలని.. కానీ మోదీ ఎన్నికల రాజకీయాలు, ప్రచారంతోనే కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. ప్రజల సొమ్ముతో మోదీ ప్రచారం చేసుకుంటున్నాడని మల్లికార్జున్ ఖర్గే ధ్వజమెత్తారు. రెండు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయని.. బూత్ ఏజెంట్లు అత్యంత కీలకంగా పనిచేయాలని సలహాలు ఇచ్చారు. వారు చేసిన కృషి ఫలితంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారంలోకి వచ్చామని చెప్పారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఇచ్చామని.. అప్పుడే రెండు గ్యారంటీలు అమలు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం అన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. దేశంలో యువత ఉందని.. వారికి ఉపాధి లేదన్నారు. రాహుల్ మణిపూర్ నుంచి భారత్ న్యాయ యాత్ర ప్రారంభించారని.. దిగ్విజయంగా సాగిస్తున్నారని తెలిపారు. ప్రజలంతా బాగుండాలని రాహుల్ యాత్ర చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ యువత, మహిళ, దళిత, గిరిజన ప్రజల కోసం కష్ట పడుతున్నారని వివరించారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ క్యాడర్ కష్టపడి, రాహుల్ గాంధీ కృషి వల్ల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ మీరంతా కష్టపడి ఎలాంటి ఫలితాలు తెచ్చారో దేశంలో కూడా అలాంటి ఫలితాలను తేవాలని ఆకాక్షించారు. ఇక్కడ ప్రభుత్వ పనితీరు, రేవంత్ రెడ్డి పనితీరు ఆదర్శంగా ఉందని అభినందించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలు ఎక్కడ బలహీనంగా ఉంటే అక్కడ ప్రభుత్వాలు పడగొట్టేందుకు కుయుక్తులు పన్నుతారని మల్లికార్జున్ ఖర్గే హెచ్చరించారు. తెలంగాణలో గతంలో ఉన్న కాంగ్రెస్ ఇప్పుడు లేదని.. చాలా పటిష్టమైన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోదీ, షాలు ఈడీ, సీబీఐ, ఐటీలను ఉపయోగించి దాడులు చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులంతా చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బీజేపీ భయపెట్టే ప్రయత్నం చేస్తోందని.. కానీ బీజేపీకి తెలంగాణలో ఎవరు భయపడరని చెప్పారు. కేసీఆర్ బీజేపీపై ఎప్పుడు ఆరోపణలు చేయలేదని.. ఆయన బీజేపీకే మద్దతిస్తారని.. బీజేపీ, బీఆర్ఎస్‌లను కాంగ్రెస్ రాష్ట్రంలో ఓడించిందని.. లోక్‌సభ ఎన్నికల్లో వారిని ఓడిస్తామని తేల్చిచెప్పారు. ఇక్కడ కాంగ్రెస్ ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. క్యాడర్ లోక్‌సభ ఎన్నికల్లో కష్టపడి పనిచేస్తే విజయం సాధిస్తామని చెప్పారు. నెహ్రూ ఒకసారి ఇలా అన్నారని 'మనం ప్రజల మధ్య ఉంటే గెలుస్తాం... లేకపోతే ఓడిపోతాం' అని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. క్యాడర్ గ్రామ, బూత్ స్థాయిలో పని చేయాలని సూచించారు. మీ శక్తి అంత గ్రామ, బూత్ స్థాయిలో పని చేసి రాబోయే పార్లమెంట్, తదితర ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా పని చేసి విజయం సాధించాలని మల్లికార్జున్ ఖర్గే పిలుపునిచ్చారు.


## కొన్నే గ్రామ ప్రజలు, మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు



కోడూరి
శివ
కుమార్
గౌడ్





## రిపబ్లిక్ డే శుభాకాంక్షలు





మహమ్మద్ మసూద్
ఎంపీటీసీ, ఆలింపూర్, బచ్చన్నపేట
మండలం జనగామ జిల్లా



జంగిటి విద్యనాథ్,
జిల్లెల్ల దయాకర్ రెడ్డి
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,
బచ్చన్నపేట మండలం, జనగామ జిల్లా


## రవాణా రంగ కార్మికులను ఆదుకోవాలి...రవాణా శాఖ అధికారికి డ్రైవర్ల వినతి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



రవాణా రంగా కార్మికులను ఆదుకోవాలని రవాణా రంగ కార్మికుల సంఘాలు (సిఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం రవాణా శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు రాష్ట్ర ప్రభుత్వమే కేరళ తరహా యాపను తీసుకురావాలని, ఫ్రీ బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో క్యాబ్ డ్రైవర్లకు జీవనభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో క్యాబ్ డ్రైవర్లకు మూడు నెలలపాటు ఈఎంఐ పై మారిటోరియం ప్రకటించాలని, ఎంవి యాక్ట్ 2019 ని రాష్ట్రంలో అమలు చేయవద్దన్నారు. దాని రద్దు కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) 106 (1)(2) ను రద్దు చేయాలన్నారు. నూతన రవాణా చట్టం వలన కార్మికులు చేయని తప్పుకు శిక్షలకు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవాణా రంగ కార్మికులు ఎన్. జోసఫ్, సిఐటియు జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, సత్యనారాయణ రావు, శేఖర్ రెడ్డి, ఎస్కే బాబా, సైదులు, యూసుఫ్, మధు, సుందర్, నీలకంఠం, అంజయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలివెళ్ళిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



వేములపల్లి అక్షితప్రతినిధి:

తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం హైద్రాబాద్ ఎల్బీస్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికిఉమ్మడివేములపల్లి మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివెళ్లారు.బూత్ లెవెల్ సమావేశానికిబయలుదేరుతున్న బస్సును మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య ,మాజీ సర్పంచులు మర్రి ఎలియాస్,రేగట్టి రవీందర్ రెడ్డి,లు జెండా ఊపి ప్రారంభించారు.బూత్ లెవెల్ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, తోపాటు జాతీయ,రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ స్థాయిలలో ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు పాల్గొని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై దిశనిర్దేశం చేయనున్నట్లు తెలిపారు.


## జనగామ జిల్లా ప్రజలకు అధికారులకు ప్రజా ప్రతినిధులకు కార్యకర్తలకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు



దూడల
సిద్ధయ్య గౌడ్
మాజీ ఎంపీటీసీ,
చౌడారం గ్రామం
జనగామ జిల్లా




## నేలకొండపల్లిలో జాతీయ ఓటర్ల దినోత్సవం

ఖమ్మం/అక్షిత బ్యూరో :

నేలకొండపల్లి మండలం బోదులబండ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవంసందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేయించారు.ఓటు యొక్క విలువ ను ప్రజలకు విధ్యార్దులకు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడిఓ జమాల్ రెడ్డి ఎంపీవో శివ పంచాయితీ



కార్యదర్శి నాగరాజు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం ద్వారా వ్యవసాయ డిగ్రీ విద్యార్థులకు నూతన పరిజ్ఞానం

గరిడేపల్లి అక్షిత న్యూస్.

బి యస్సి వ్యవసాయ డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం ద్వారా వృత్తి నైపుణ్యత పొంది నూతన వ్యవసాయ పరిజ్ఞానాన్ని పొందగలిగారని, ఈ విజ్ఞానాన్ని రైతులకు అందించడానికి కృషీ చేయాలని కే.వి.కే ఇంఛార్జి సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డి. నరేష్ అన్నారు. గురువారం నాడు కేవీకే గడ్డిపల్లిలో మల్లారెడ్డి యూనివర్సిటీ, హైదరాబాద్ కు చెందిన బి యస్సి వ్యవసాయ డిగ్రీ విద్యార్థుల గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం ముగింపు సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ పలు అంశాలపై సూచనలు చేశారు. కేవీకే శాస్త్రవేత్తల పర్యవేక్షణ లో విద్యార్థులు వివిధ గ్రామాలలో ఉంటూ వ్యవసాయ స్థితి గతులను అధ్యయనం చేస్తూ ఆతిద్య రైతు క్షేత్రాలను సందర్శిస్తూ కేవీకే లో నూతన సాంకేతిక పరిజ్ఞానం ను పంటల సాగులో మెలకువలను బోదిస్తూ విద్యార్థులకు కృషి అనుభవాన్ని కలుగ జేస్తున్నామని తెలియజేసారు. 3 నెలల పాటు విద్యార్థులు గ్రామంలలోనే ఉంటూ గ్రామీణ స్థితి గతులు, వనరులు, రైతులు పంటల సాగులో ఆచరిస్తున్న పద్ధతులు, నూతన సాగు విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం మొదలగు అంశాలు అధ్యయనం చేసి రైతులకు అవగాహనా కలిపించారని తెలియజేసారు. కేవీకే శాస్త్రవేత్తల సూచనల సలహాల ద్వారా గ్రామీణా కృషి అనుభవం పొందడం మరియు ప్రాక్టికల్ గా పంటల సాగు గురించి ఎంతో నేర్చుకొన్నామని ఇది ఎంతగానో ఉపయోగపడిందని విద్యార్థులు మహేష్ రాహుల్ అభిరామ్ గణేష్ సూర్య భాను ప్రకాష్ రవితేజ వారి యొక్క అనుభవాలను తెలియజేసారు. అనంతరం గ్రామీణ కృషి అనుభవం పూర్తి చేసుకొన్న మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులకు ముఖ్య అతిధి కే.వి.కే ఇంఛార్జి సీనియర్ సైంటిస్ట్ అండ్ హేడ్ డి. నరేష్ సర్టిఫికెట్స్ ని అందించారు.ఈ కార్యక్రమం లో కేవీకే శాస్త్రవేత్తలు సిహెచ్. నరేష్, డి. ఆదర్శ్, డాఎం టీ. మాధురి, ఏ నరేష్ రావే కోఆర్డినేటర్, డా, సి. యువరాజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లతో పాటు 58 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## ఖమ్మంలో బీసీ జేఏసీ క్యాలెండర్ ఆవిష్కరణ

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మంలో బీసీ జేఏసీ నూతన సంవత్సర క్యాలెండర్ 2024 ను బీసీ జేఏసి జిల్లా గౌరవధ్యక్షులు పాల్వంచ రామరావు ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల్లో అగ్రకులాలవారు బీసీలను అణగతొక్కుతున్నారని అన్నిరంగాలలో అన్యాయాలు అవమానాలు జరుగుతున్నాయని బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లిం అంబేద్కరిస్టు నాయకులు అగ్రకులాల మీద నిందలేసి గగ్గోలు పెట్టిన వారంతా వీరిని పిలవకపోయినా రెండు వర్గాలుగా విడిపోయి పనికిమాలిన చిన్న చిన్న పదవుల కోసం ఎన్నికల పోలింగ్ బూతులు వద్ద బిఆర్ఎస్ కండువాలు కప్పుకొని కొంతమంది కాంగ్రెస్ కండువాలు కప్పుకొని కొంతమంది పోటీలు పడి ప్రచారాలు చేయటం దురదృష్టకరమన్నారు.న్యాయంగా మాట్లాడితే ఓసి వర్గాల వారే బీసీలు చైతన్యవంతులు కావాలని కోరుకుంటున్నారు.అత్యధిక శాతం ఓటర్లున్న బడుగు బలహీన వర్గాలవారు తమకు జరుగుతున్న అతి తీవ్రమైన నష్టాలను గమనించకుండా ఎవరికి పడితే వారికి ఓట్లు వేయడం వల్లనే నేతి బీరకాయ నీతులు చెప్పుకుంటూ ప్రజాధనాన్ని దోచుకునే రాజకీయ నాయకులు ఎక్కువైపోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బడుగు బలహీన వర్గాల వారిని చైతన్యవంతం చేయటానికి ఓసి వర్గాల వారు కూడా తమతో కలిసి పని చేయడానికి సిద్ధమవ్వటం శుభసూచకమన్నారు.ఇకనైనా బీసీలు మీ నాయకులవద్ద వంగి వంగి దండాలు పెట్టుకుంటూ తిరిగినా ఏపదవులురావని ఏరాయి అయితేనేం పండ్లు ఊడగొట్టుకోవటానికని గ్రహించి బడుగు బలహీన వర్గాల వారిని చైతన్యవంతం చేయటానికి తమతో కలిసి రావాలని మనవి చేస్తున్నామన్నారు. బీసీలు కళ్ళు తెరిచేంతవరకు గెలుపోవటములతో పని లేకుండా ప్రతి ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ రామారావు బివి రాఘవులు జి శ్రీనివాస్ సిరికొండ సాయిరాం కంది నాగచారి లిక్కి కృష్ణారావు ఎన్ శ్రీనివాస్ దేవేంద్రనాథ్ పాల్గొన్నారు.



## హైదరాబాద్ తరలిన కాంగ్రెస్ శ్రేణులు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మేరా బూత్ - మేరీ జిమీదారి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ ఎల్ బి స్టేడియం నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి ఏజెంట్స్ సమావేశానికి మిర్యాలగూడ నుండి బయలుదేరుతున్న బస్సులను గురువారం ఉదయం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ జెండా ఊపి సాగనంపారు. బూత్ స్థాయి బాధ్యులు, బ్లాక్, మండలం, పట్టణ స్థాయి పార్టీ అనుబంధాల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు బస్సులలో స్థానిక ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియం నుండి బయలు దేరారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 26 జనవరి 2024 | పేజీలు : 8



## నేరాలు అదుపు కోసం సిసి కెమెరాల ఏర్పాటు తప్పనిసరి... ఎమ్మెల్యే గాంధీ.



వార్త 8లో

## బంటు నరేష్‌కు ప్రచార ప్రశంస పత్రం అందజేత...




**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

తెలంగాణ గాంధీభవన్ లో. గురువారం. జరిగిన యువజన కాంగ్రెస్ పార్లమెంట్ ప్రిపరేటరీ సమావేశంలో జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఇంచార్జ్ సురభి ద్వివేది మరియు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి చేతుల మీదుగా తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో డోర్ టూ డోర్ ప్రచారంలో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో అత్యధికంగా ప్రచారం చేసినందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బంటు నరేష్‌కి ప్రశంసా పత్రము అందజేసి. అభినందించరు.

## జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

జిల్లాలో ఇటీవల జరిగిన శాసన సభా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినందుకు గాను బెస్ట్ ఎలెక్ట్రోరల్ ప్రాక్టీస్ అవార్డ్ 2024 ను రాష్ట్ర గవర్నర్ శ్రీమతి తమిళసై సౌందర రాజన్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ను అదనపు కలెక్టర్లు సి. హెచ్ ప్రియాంక, ఏ. వెంకట రెడ్డి తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తన ఛాంబర్ లో పుష్ప గుచ్ఛాలు అందచేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఓటు నమోదు చేసుకోవాలి.. ఆర్డీఓ చెన్నయ్య



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఎన్నికల సంఘం యొక్క ఆదేశాల మేరకు 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భముగా ఓటరు నమోదు అధికారి, 88- మిర్యాలగూడ శాసన సభ నియోజకవర్గం, రాజస్వ మండల అధికారిబి. చెన్నయ్య ఆధ్వర్యంలో గురువారం మిర్యాలగూడ పట్టణం లోని రైస్ మిల్లర్స్ ...మిగతా 2లో

# ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు వజ్రాయుధం

**-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు వజ్రాయుధం అని దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించుకొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్ను కోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం స్థానిక శ్రీ భక్త రామదాసు




కళాక్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు. 14 వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత...మిగతా 2లో

## పోలీస్ పరేడ్ పరిశీలించిన ఎస్పీ రాహుల్ హెగ్డే

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

గణతంత్ర దినోత్సవ వేడుకలు పురష్కరించుకుని పోలీసు పరేడ్ రిహార్సల్ ను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే పరిశీలించారు. ఇందిరమ్మ కాలనీ స్పోట్స్ స్టేడియం నందు (పాత జిల్లా పోలీసు కార్యాలయం) పరేడ్ ను ప్రాక్టీస్ చేయడం జరిగినది. గణతంత్ర దినోత్సవ పరేడ్ కు పరేడ్ కమాండర్ గా శిక్షణ అధికారి రాజేష్ మీనా వ్యవహరిస్తారు.






## టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలను విజయవంతం చేయండి

వార్త 8లో



## డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కుటుంబాలకు త్రాగు నీరు అందించాలి

వార్త 8లో



## గ్రామీణ యువత క్రీడల్లో ముందుండాలి...!

వార్త 8లో

# నేడు ఖమ్మంలో తాలీమ్ మస్తాన్ దర్గా ఉర్సు ఉత్సవం





**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కేంద్రంలోని వైరా రోడ్డులో గల తాలీమ్ మస్తాన్ దర్గాలో ఘనంగా ఉర్సు మహోత్సవం గురువారం సంధల్ ప్రారంభమైంది. ఉర్సు వేడుక శుక్రవారం జరుగనుందని ఉర్సు నిర్వాహకులు ముజావర్ షేక్ అక్బర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సుమారు 201 సంవత్సరాల నుండి ఈ ఉర్స్ మహో త్సవంను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ వస్తున్నామని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారన్నారు. శుక్రవారం 26 వ తేదీ సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో మున్వర్ పేట మసీదు ప్రాంతం ముజావర్ అక్బర్ ఇంటి నుండి జెండా చాదర్, ఖ దిల్ తీసుకొని వైరా రోడ్డులో గల తాలిమ్ మస్తాన్ దర్గాకు తీసుకురావడం జరుగుతుందని ప్రకటించారు. ప్రతిష్టావన చాదర్ సమర్పణ అనంతరం లా చనంగా ప్రారంభమవుతుందని వివరించారు. కాగా 26వ తేదీన పెద్ద యెత్తున అన్నదాన కార్యక్రమాన్ని రాత్రి 8 గంటలప్రాంతంలో తలపెట్టనున్నట్లు వివరించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలో ఇలాంటి ఉర్సు కార్యక్రమంను తాము తరతరాలనుంచి నిర్వహిస్తూ వస్తున్నామని నిర్వాహకులు ముజావర్ షేక్ అక్బర్ వెల్లడించారు.

# ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు వజ్రాయుధం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల కమీషన్ సీఐసి అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011 సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు. 2024 వ సంవత్సరంలో లోక్ సభ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య పండుగ జరుగుతుందని ఇందులో అర్హులైన ఓటర్లంతా పాల్గొని ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. మన దేశంలో కులం మతం ప్రాంతం వర్గం భాష పేదరికం ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. భారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఓటరుగా మనమంతా బాధ్యతగా వ్యవహరించాలని ఓటు హక్కు వినియోగించుకోవటంలో గర్వపడాలని సీనియర్ ఓటర్లు ప్రతి ఎన్నికల్లోనూ ఓటు హక్కు వేస్తూ మనకు ఆదర్శంగా ఉన్నారని ఆయన తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. సీనియర్ సిటిజన్ లకు ఈ సందర్భంగా సన్మానం చేశారు. జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువత ప్రతి ఎన్నికల్లోనూ ఓటు హక్కు సక్రమ మార్గంలో దేశ భవిష్యత్తు దృష్ట్యా ఉపయోగించాలని సూచిస్తూ ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని అభినందించి ఓటర్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరామ్ ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట వాసికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు

## ఉత్తమ అవార్డు ఎంపిక పట్ల అభినందనలు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



రాష్ట్రస్థాయిలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఫస్ట్ బెస్ట్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య కార్యదర్శి శ్రీమతి క్రిస్టినా మరియు ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్ వి కర్మన్ మరియు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్ లు అవార్డును గురువారం హైదరాబాద్ లోని హెూటల్ ప్లాజా బేగంపేట్ లో అందుకోవడం జరిగింది. రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ బాల్తు నాగయ్య చిన్న కుమారుడైన డాక్టర్ పల్వాన్ కుమార్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల సర్పంచ్ గోదాసు శిరీషా పృథ్వీరాజ్, ఎంపీటీసీ ఎండి రేహాన్, మిత్ర బృందం ఎండి తఖియెద్దీన్, ఆమంచ యాదగిరి, గ్రామ పుర ప్రముఖులు తదితరులు అభినందనలు తెలిపారు.

# పిఎసిఎస్ చైర్మన్ పై ఈనెల 30న అవిశ్వాస తీర్మానం వెల్లడి.

**కోదాడ అక్షిత ప్రతినిధి**



కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావుపై అవిశ్వాసం తీర్మానాన్ని పిఎసిఎస్ కార్యాలయంలో డి సి ఓ శ్రీధర్ సమక్షంలో సమావేశాన్ని నిర్వహించారు . సమావేశానికి చైర్మన్ ఆవుల. రామా రావు హాజరు కాకపోవడంతో సొసైటీలో చైర్మన్ తో కలిపి మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా అవిశ్వాసానికి మద్దతు తెలుపుతూ వైస్ చైర్మన్ బుడిగం. నరేష్ తో సహా 11 మంది డైరెక్టర్లు సమావే శానికి హాజరయ్యారు. సమావేశ అనంతరం అవిశ్వాస తీర్మానాన్ని హైకోర్టు ఆర్డర్ ప్రకారం ఈనెల 30 తర్వాత వెల్లడించనున్నట్లు డిసిఓ శ్రీధర్ తెలిపారు. కాగా కొత్తగా చైర్మన్ ఓరుగంటి. శ్రీనివాస్ రెడ్డిని డైరెక్టర్లు అంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గుండెపునేని. ప్రభాకర్ రావు,శిరం శెట్టి. వెంకటేశ్వర్లు, సోమపంగు. పార్వతి, గుజ్జ. బాబు, వట్టే. సీతారామయ్య, బోర్ర. చంద్రమౌళి బానోతు. గోబ్రా, శెట్టి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటు నమోదు చేసుకోవాలి.. ఆర్డిఓ చెన్నయ్య




(మొదటి పేజీ తరువాయి)

అసోసియేషన్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు అన్నీ కళాశాలల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. దినోత్సవంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశములో పాల్గొన్న పౌరులు, విద్యార్థులను ఉద్దేశించి, అందరితో ప్రతిజ్ఞ చేయించారు. 18 సంవత్సరాలు నిండిన వారు అందరూ కూడా ఓటు హక్కు పొందాలని, అందరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందముగా ఓటు వినియోగించుకోవలసిందిగా కోరారు. అదే విధముగా నూతనముగా ఓటు హక్కు పొందిన వారికి నూతన ఓటరు గుర్తింపు కార్డులు జారీ చేశారు. వయో వృద్ధులకు సన్మానం కార్యక్రమము నిర్వహించడం జరిగినది. కార్యక్రమములో తహశీల్దారు ఎన్. హరిబాబు, ఎంఇఓ బాలాజీ నాయక్, నాయబ్ తహశీల్దారు (ఎన్నికలు)కల్పన, సీనియర్ సహాయకులు (ఎన్నికలు) జానీ షరీఫ్ ఉపాధ్యాయులు %ష్ట్ర%హాజరైనారు.



# ఓటు మన జన్మ హక్కు

## ఓటు ఆవశ్యకత పై అవగాహన కలిగిఉండాలి.

## జిల్లాకు అవార్డు రావడం అభినందనీయం.

## జిల్లా జడ్జి జి. రాజగోపాల్.

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

యువత దేశ భవిష్యత్ అని అర్హులైన యువత ఓటరుగా నమోదు కావాలని జిల్లా జడ్జి జి. రాజగోపాల్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 14 జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మాందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్.పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సి. హెచ్. ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి లతో కలసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం ఏర్పడిన రోజుకు గుర్తుగా జాతీయ ఓటరు దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. యువత చేతిలో దేశ భవిష్యత్ ఉందని, అర్హులైన యువత ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. ఓటు ఒక వజ్రాయుధమని ఓటు ఆవశ్యకత పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఓటు వేయడం మన ప్రధమ హక్కుగా భావించాలని, ఎన్నికల్లో ఓటు ద్వారా నిజాయతీ, నిబద్దత గల మంచి నాయకుడిని ఎన్నుకోవడం తో ఎంతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. 2023లో జరిగిన శాసన సభా ఎన్నికల్లో యువత ఓటరుగా నమోదు తో ఓటింగ్ శాతం మరింత పెరిగిందని అన్నారు. జిల్లాలో గత శాసన సభాఎన్నికలు విజయవంతంగా నిర్వహించడంతో జిల్లాకు అవార్డు రావడంతో జిల్లా యంత్రాంగానికి ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా ఎస్.పి. రాహుల్ హెగ్డే , అదనపు కలెక్టర్లు సి. హెచ్. ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత శాసన సభా ఎన్నికల నేపథ్యంలో యువత ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగిందని, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఓటరు చైతన్య కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. తదుపరి జిల్లా జడ్జి యువతకు ఎపిక్ కార్డులు, వృద్ధులకు శాలువాలతో సన్మానం అలాగే ముగ్గులు, కబడ్డీ పోటీలలో పాల్గొన్న వారికి ప్రశంశ పాత్రలు అందచేశారు. అంతకు ముందు ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల





ప్రభావాన్ని నిలబేడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇట్టి సందర్భంగా ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు.యువత ఓటు హక్కును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఏ. వెంకట రెడ్డి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక భవిత కళాశాల నుండి యువత, పుర ప్రముఖులు, అధికారులు, సిబ్బంది పాల్గొని కలెక్టరేట్ వరకు సాగిన ర్యాలీని అదనపు కలెక్టర్ ఏ. వెంకట రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ %ఐజూం% రాజేష్ మీనా ,ఇంచార్జ్ ఆర్.డి.ఓ కృష్ణయ్య, తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నరు.

# ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు భారీగా కూల్చివేతలు..

## కూల్చినచోట మళ్లీ నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేస్తాం..

## దుండిగల్ గండి మైసమ్మ మండల తాసిల్దార్.టి సుచరిత...





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధి మల్లంపేట లో సర్వేనెంబర్ 170/2 170 లొప్రభుత్వ పాఠశాలకు ఎదురుగా అక్రమ నిర్మాణాలు జరిగాయని స్థానికుల సమాచారం మేరకు. దుండిగల్ గండి మైసమ్మ మండల తాసిల్దార్. టి.సుచరిత వెంటనే రెవెన్యూ ఇన్స్పెక్టర్ భారతి కి సమాచారం అందించి ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు పరిశీలన చేసి వెంటనే కూల్చివేతలు చేపట్టాలని ఆదేశించారు. తాసిల్దార్ ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ భారతి అక్రమ నిర్మాణాలను పరిశీలన చేసి వీఆర్ఏలు జెసిబి సాయంతో అక్కడున్నటువంటి తొమ్మిది రూములను రెండు బేస్మెంట్లు నేలమట్టం చేశారు..ఎవరైనా ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు కబ్జాలకు పాల్పడితే సహించేది. లేదని ఇంతటివారినైనా చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ భారతి. కూల్చివేతల్లో పాల్గొన్న వీఆర్ఏలు సల్మాన్ జితేందర్ మహేష్. పాల్గొన్నారు...

# ఆదర్శ పాఠశాల విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపాల్ కృష్ణవేణి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి మాట్లాడుతూ, భవిష్యత్ ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమాలలో భాగంగా ఎలక్షన్ యంత్రాంగం వారు నిర్వహించిన పద్య రచనా పోటీలలో జిల్లాస్థాయిలో తృతీయ బహుమతిని గెలుపొంది, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా14 వ జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం లో అందుకున్న ఆదర్శ పాఠశాల బచ్చన్నపేట పదవ తరగతి విద్యార్థిని జి.సమీర ను పాఠశాల ప్రిన్సిపాల్ కర్ల క్రిష్ణవేణి మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులు ఈ దశ నుండే వారి బంగారి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు.






**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**



సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం జరగబోయే గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాట్ల లను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆర్డీవో కృష్ణయ్య డి పి ఆర్ ఓ రమేష్ బాబు డి పి ఆర్ ఓ సిబ్బంది హబీబ్ తదితరులు పాల్గొన్నారు



# నైపుణ్య అభివృద్ధి సదస్సుకు అపూర్వ స్పందన:

**తుర్కాయంజల్ అక్షిత ప్రతినిధి:**

తుర్కాయ%శీ%జల్ పురపాలక సంఘ పరిధిలోని తుర్కాయంజల్ జీవి స్వాగత్ కాన్వెన్షన్ హాల్లో "సంకల్ప్" పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉపాధి మరియు శిక్షణ నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రోడక్టివిటీ కౌన్సిల్ సంయుక్తంగా నిర్వహించిన నైపుణ్యాభివృద్ధి సదస్సుకు అపూర్వ స్పందన లభించింది.



సుమారు 150 మంది మహిళలు హాజరై వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక చైర్ పర్సన్ శ్రీమతి మల్ రెడ్డి అనురాధ రామిరెడ్డి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రశాంతి, కౌన్సిలర్ కొత్తకురుమ మంగమ్మ శివకుమార్, పుర కమిషనర్ శ్రీకాంత్, నిపుణులు వెంకట్ శ్రీధర్, పలువురు స్వయం సహాయక సంఘాలు, మహిళలు పాల్గొన్నారు.

# కర్పూరీ ఠాకూరు జీ కి భారతరత్న ప్రకటించటం పట్ల హర్షం

## -తెలంగాణ బిసి జేఏసీ రాష్ట్ర చైర్మన్ పెరుగు వెంకట రమణ యాదవ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



సామాజిక గురువుకు సమున్నత గౌరవంభావి భారత బహుజన బాంధవుడు బీహార్ రాష్ట్రానికి చెందిన మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూరు జీ శతజయంతి రోజునే ఆయన కు భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల తెలంగాణ బిసి జేఏసీ రాష్ట్ర చైర్మన్ పెరుగు వెంకట రమణ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కర్పూరీ జీ కి భారత రత్న అవార్డు ఇచ్చి బిసి లకు సమాజంలో గౌరవన్ని పెంచిందని అన్నారు. అట్టుడుకు సామాజిక వర్గానికి చెందిన ఆయనకూ దేశ అత్యున్నత పురస్కారం పొందడం అభినందనీయమన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం వారి అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. బీహార్ రాష్ట్రం లో బిసి లకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ముంగిరీ లాల్ కమిషన్ నివేదిక ఆధారంగా బిసి లకు రిజర్వేషన్లు అమలు చేశారని, ఇది మండల్ కమిషన్ కంటె చాలా ముందుగానే బిసి లకు విద్యా, ఉద్యోగాల్లో వాటాలను సిఫార్సు చేసింది అని అన్నారు. సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి అమోఘం అన్నారు. బీహార్ రాష్ట్రంలోని ఒక సాధారణ కుటుంబము లో జన్మించిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి1952 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి సోషలిస్టు పార్టీ తరుపున ఎంఎల్ఏ గా తొలి సారిగా గెలిచినాడు. ఆరోజుల్లో ప్రభుత్వం తరపున ఆస్ట్రియా వెళ్లిన బృందం లో కనీసం వేసుకోవడానికి కోటు కూడా లేని అత్యంత నీరాడంబరమైన వ్యక్తి అని అన్నారు. భారత స్వాతంత్ర్యం అనంతరం ఆయన సోషలిస్టు ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఎందరో సోషలిస్టు నాయకులకు ఆదర్శంగా నిలిచారు. ఆయన మరణించే వరకు కూడా వరుసగా ఎంఎల్ఏ గా గెలిచిన వ్యక్తి ఠాకూరు జీ అని అన్నారు బీహార్ రాష్ట్రం తొపాటుగా దేశంలో కూడా వివిధ విద్యా సంస్థలకు ఆయన పేరు పెట్టి గౌరవం ఇవ్వాలని ఆయన సూచించారు. సామాజిక అణచివేత కు గురైన నిమ్నజాతులకు ఇది మహా గౌరవం అన్నారు.

# కుటుంబానికి అండగా ఎస్ఎస్,సి బ్యాచ్ విద్యార్థులు

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామంలో, పోలోజు సత్యనారాయణ చారి, గత వారం రోజుల క్రితం చనిపోయిన విషయం తెలుసుకొని, 2002 సంవత్సరం ఎస్ఎస్సి బ్యాచ్ అందరూ కలిసి పోలోజు సత్యనారాయణ చారి కూతురు, చంద్రకళ ను పరామర్శించి 13వేల ఆర్థిక సహాయాన్ని అందించారు, అనంతరం ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఎస్ఎస్సి బ్యాచ్ సభ్యులు తెలిపారు, ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, సుజాత,మమత భార్గవి, మరియు, నిడిగొండ, లక్ష్మీనారాయణ జంగిలి సాయిబాబా, డాక్టర్ భాస్కర్, ఇజ్జగిరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా మిషన్ స్థిరాస్తులను అమ్మినా కొన్న సహించేది లేదు- ఇండియా మిషన్ ప్రతినిధులు

**చేర్యాల,జనవరి 25 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణం లో ఇండియా మిషన్ ఆస్తులను అమ్మినా కొన్నా నేరం అవుతుందని ఇండియా మిషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం చేర్యాల పట్టణం లో ఇండియా మిషన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఈడెన్ గార్డెన్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశం లో ఇండియా మిషన్ మరియు ఫేల్లో షిప్ అఫ్ ఇవంజలికల్ చర్చస్ ప్రతినిధులు మాట్లాడుతూ ఇటీవల చేర్యాల మండల కేంద్రంలో ఉన్న మిషన్ కాంపౌండ్ స్థలాన్ని గోపిజోనా మరియు అగ్రిప్పా అనే వ్యక్తులు అక్రమంగా నకిలీ పత్రాలు సృష్టించి అమ్ముతున్నారని, మా దృష్టికి వచ్చింది దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ కాంపౌండ్ దాదాపు 90 సంవత్సరముల క్రితం ఏర్పడి ఈ ప్రాంత ప్రజలకు ఎంతోమందికి వైద్యాన్ని విద్యను అందిస్తూ మరియు ఆధ్యాత్మికంగా విలసిల్లుతూ చుట్టుప్రక్కల గ్రామాలకు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా ఉన్న ఇట్టి స్థలాన్ని ఎవ్వరికి అమ్మడానికి కొనడానికి వీలులేదని తెలిపారు. మాకు తెలవకుండా ఈ స్థలాన్ని కొన్నవారు దైవాగ్రహానికి గురికాక తప్పదని,ఈ స్థలమును అమ్మడానికి లేదా కొనడానికి ప్రయత్నించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవ శామ్యూల్, రెవ ఇస్సాకు, డేవిడ్, ప్రణబ్ కుమార్, పజాషువా, జీవరత్నం, పౌలు, జాన్సన్ బాబు, ప్రభాకర్, ప్రసాద్ కుమార్, శీను, దేవదాస్, యాకోబు, దినకర్, రాజు, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేత



**అక్షితన్యూస్ ఘట్కేసర్ గురువారం25**

ఘట్కేసర్ మండల్ ఎదులాబాద్ గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా గురువారం ఎదులాబాద్ ఎంపీటీసీ గట్టగల్లా రవి ఆధ్వర్యంలో 500 మంది బాలికలకు యూనిఫామ్ అందజేశారు వాళ్లు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో కూడా ఉన్నత శిఖరాలకు ఎదగాలి మనం అనుకున్నది సాధించినప్పుడే తల్లిదండ్రుల కల సహకారం అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాయరు విశ్వనాథం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణకుమారి పిటి తిరుమల్ రెడ్డి పాల్గొన్నారు...

# ఎల్ . బి స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ కన్వీనర్ల సమావేశం సక్సెస్...

**గోవిందరావుపేట, అక్షిత ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలోజాతీయ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు తెలంగాణాలో అత్యధిక ఎంపీల విజయం కోసం ఎల్. బి స్టేడియంలో నిర్వహించిన బూత్ లెవెల్ కన్వీనర్ ల శిక్షణా శిబిరం సక్సెస్ చేసిన బూత్ లెవెల్ కన్వీనర్ల కు కృతజ్ఞతలు తెలుపుతున్నామనిఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బూత్ లెవెల్ ఏజెంట్ల కి దిశానిర్దేశం చేశారు. నేటి రాజకీయ పరిస్థితుల్లో లో ప్రతీ ఓటు కీలకమే దాని కోసం ప్రతీ బూత్ లెవెల్ కన్వీనర్లు అంకిత భావంతో పని చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కీ దేశ వ్యాప్తంగా రాహూల్ గాంధీ రెండో విడత పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీ కీ పూర్వ వైభవం రావడం ఖాయమని రాహూల్ గాంధీ ని పరిణితి చెందిన నాయకులు గా గుర్తించిన ప్రజలు ప్రధాన మంత్రి గా అయన కు పట్టం కట్టడం ఇక లాంఛనమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రతీ ఒక్కరూ అభివృద్ధి పథంలో లో ఉంటారని దానికోసం అహర్నిశలు శ్రమించి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సేవలు అభినందనీయమని వారి విశేషమైన కృషి తో ఈ రోజు తెలంగాణాలో ప్రభుత్వం ఏర్పడిందని కాబట్టి వారి సంక్షేమం కోసం కూడా కాంగ్రెస్ అధిష్టానం దృష్టి పెట్టీ వారికి అండదండలు అందిస్తుందని కార్గే అన్నారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



# పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

-తానిచ్చిన అంబులెన్సులపై ఫోటోలెందుకు తొలగించారు ?

-సింగరేణి సీఎస్ఆర్ నిధులెక్కడ ?

-రైల్వే పై పార్లమెంట్ లో మాట్లాడతా!

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ సమావేశంలో వివిధ శాఖల పని తీరును సమీక్షించిన ఎంపీ నామ నాగేశ్వరరావు




**భద్రాద్రి/అక్షిత బ్యూరో :**

వివిధ అభివృద్ధి పథకాలకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అధికారులను కోరారు.గురువారం జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ సమావేశంలో ఎంపీ నామ మాట్లాడారు.అంబులెన్స్ లపై ఫోటోలు ఎందుకు తొలగించారు ?తాను అందజేసిన ఆరు అంబులెన్సులపై ఉన్న ఫోటోలను ఎందుకు తొలగించారో సమాధానం చెప్పాలని సంబంధిత వైద్యాధికారులను నామ నాగేశ్వరరావు ప్రశ్నించారు. దాదాపు రూ.1.23 కోట్ల ఖర్చుతో తానే ఈ ఆరు అంబులెన్సులను ప్రజల సౌకర్యాయార్థం ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందని నామ పేర్కొన్నారు. కానీ తమకు సమాచారం లేకుండానే అంబులెన్సులపై ఉన్న ఫోటోలను ఏకపక్షంగా ఎందుకు తొలగించాల్సి వచ్చిందో చెప్పాలని అడిగారు. మళ్లీ అంబులెన్సులపై ఫోటోల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే వైద్య శాఖలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎమ్ డాక్టర్లు ఇతర అన్ని రకాల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు.అన్ని పీహెచ్ సీలలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని నామ వైద్యాధికారులకు సూచించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వైద్యానికి పెద్ద పీట వేసి అబ్బురపర్చే అభివృద్ధిని చేయడం జరిగిందని జిల్లాకో వైద్య కళాశాల ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున వైద్య సీట్లు పెంచిన సంగతి తెలిసిందేనని అన్నారు.రైల్వే అధికారుల పనితీరు పట్ల నామ అసహనం వ్యక్తం చేశారు. ప్రతి దిశ కమిటీ సమావేశంలో చెబుతున్నా ఎందుకు అలా చేస్తున్నారో అర్థం కావడం లేదని నామ అసంతృప్తి వ్యక్తం చేశారు. రైల్వే కి సంబంధించి ఏటీఆర్ రిపోర్ట్ ఇవ్వాలని కోరుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల నామ కొంత అసహనం వ్యక్తం చేశారు. గత సమావేశంలో కూడా ఇదే పరిస్థితి అని, ఇలా ఎందుకు వ్యవహరిస్తున్నారని అన్నారు. సరైన నివేదికలు లేకుండానే కింది స్థాయి అధికారులు సమావేశానికి వస్తున్నారని పేర్కొన్నారు.ఈ విషయమై తాను పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావిస్తానని స్పష్టం చేశారు.తాను ఎన్నో ఎంతో శ్రమించి సాధించిన భద్రాచలం - కొవ్వూ రు రైల్వే లైన్ సర్వే ఎంత వరకు వచ్చిందని అన్నారు. కోవిడ్ సమయంలో రద్దు చేసిన రైళ్లను ఇంకా ఎందుకు పునరుద్ధరించలేదని రైల్వే వారిని అడిగారు. ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రద్దు చేసిన రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని కోరగా మూడో లైన్ పూర్తి అయితేనే వాటిని పునరుద్ధరిస్తారని రైల్వే అధికారులు సమాధానం ఇచ్చారు.

**సీఎస్ఆర్ నిధులెక్కడ?**

సింగరేణి సీఎస్ఆర్ నిధులు గురించి తాను పంపిన ప్రతిపాదనలు ఏమయ్యాయని ఎంపీ నామ సింగరేణి అధికారులను ప్రశ్నించారు. నిధులెందుకు విడుదల చేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా నిధులు విడుదల చేసి, అభివృద్ధి కి సహకరించాలని కోరారు. బీఎస్ ఎన్ ఎల్ టవర్స్ సిగ్నల్ తదితర సాంకేతిక సమస్యలను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో తెలియజేయాలని అధికారులను కోరారు. ఇంకా అజెండాలోని అన్ని అంశాలపైనా ఎంపీ నామ నాగేశ్వరరావు సుదీర్ఘంగా ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్షించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. పీఎంజీఎస్ వై కి సంబంధించి పనులు త్వరగా పూర్తి చేసి ఎంపీ చేత ప్రాంభించాలని పంచాయతీరాజ్ అధికారులను కోరారు. ఇందుకు సంబంధించి ప్రోటోకాల్ను పాటించాలన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్ గురించి సంబంధిత అధికారులను అడిగారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత భద్రాచలం వైరా ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్ రాందాస్ నాయక్ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్ర శేఖర్ ఎంపీపీలు నామినేటెడ్ సభ్యులు ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల అదనపు కలెక్టర్ రాంబాబు డి ఆర్ డి ఏ పీడీ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో అత్యంత విలుభూవైనది ఓటు హక్కు...!

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలి...!!

జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య...!!!




**జనగామ, అక్షత ప్రతినిధి:**

గురువారం నాడు, ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్ఎంఆర్ గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్య%శీ% వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రేపు గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలన్నారు.2011 సంవత్సరం జనవరి 25వ తేదీన ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా ఏర్పాటైన సందర్భంగా ప్రతి సంవత్సరం ఈరోజున జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు.భారతదేశంలో విభిన్న సంస్కృతి, సంప్రదాయాలతో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలకు భారతదేశం ఆదర్శమన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎన్నికలు ఏ విధంగా నిర్వహించాలో భారత ఎన్నికల కమిషన్ మార్గనిర్దేశం చేస్తుండడం గొప్ప విషయమన్నారు. 16 దేశాలలో అక్కడ ఎన్నికల నిర్వహణపైన భారత ప్రజాస్వామ్యం దిశానిర్దేశం చేయడం చాలా గర్వకారణమన్నారు. ఇంతటి ఘనత గల భారతదేశంలో ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో 85 శాతం ఓటు నమోదైందని పేర్కొన్నారు. ఈ మేరకు యువత, వివిధ వర్గాలకు చెందిన ఓటర్లు ఎక్కువగా పాల్గొన్నాలన్నారు. రాబోయే ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్ లు మాట్లాడుతూ భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్యదేశమన్నారు.దేశంలో 140 కోట్ల మంది జనాభా ఉంటే అందులో 96 కోట్ల మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటును అమ్ముకోకుండా మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవాలన్నారు.ఓటరు దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఓటు హక్కుపై ప్రదర్శించిన నాటికలు ఎంతగానో స్ఫూర్తిని నింపాయి. అలాగే దేశభక్తి గీతాలపై వివిధ పాఠశాలల విద్యార్థులు వేసిన డాన్సు అందరినీ అలరించాయి.అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్లు, విద్యార్థులు, ట్రాన్స్జెండర్లు, తదితరులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు నృత్య ప్రదర్శనలు, నాటికలు అలాగే పాటలు పాడిన విద్యార్థులను ప్రశంసాపత్రాలను అందించారు. అనంతరం సీనియర్ సిటీజన్లను, యువతను, ట్రాన్సజెండర్లను ఘనంగా సన్మానించారు.అంతకుముందు అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్ కుమార్,రోహిత్ సింగ్, లు అంబేద్కర్ చౌరస్తా జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మానవహారం నిర్వహించి, కలెక్టరేట్ మీదుగా ఎన్ఎంఆర్ గార్డెన్ కు ఓటరు అవగాహన ర్యాలీగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.సుహాసిని, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, ఆర్డీవో మురళీ కృష్ణ, డీఈఓ రాము, డీఐఈఓ శ్రీనివాస్, ఏఓ రవీందర్, డీడబ్ల్యూఓ జె. జయంతి, సాదిక్ ఫౌండేషన్ చైర్మన్ సాదిక్ అలీ, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్జెండర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హలీమ్ హౌస్ ను ప్రారంభించిన కౌన్సిలర్...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

మేడ్చల్ పురపాలక పరిదిలో ఇంద్రి గాంధీ విగ్రహం ప్రక్కన మహమ్మద్ ఆదిల్ మహమ్మద్ షాను.లు నిర్వహించిన.హాలీం.హౌస్ ప్రారంభించిన కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు సయ్యద్ లాయక్ ఆలీ పాషా.మైనారిటీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీక్,మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆబెద్ మోనార్క్,నాసిర్,అబ్దుల్ సమి,మహమ్మద్ ఖాజా ఖాన్,యూనుస్, లాయక్,బబ్లూ,సోను,అజర్ మేడ్చల్ మున్సిపల్ బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు...




# 29న వికారాబాద్ జిల్లా ఉప సర్పంచ్ల సమావేశం

**పరిగి అక్షిత ప్రతినిధి..**

పరిగిలో ఈ నెల 29 సోమవారం రోజు ఉదయం 10:00 గంటలకు ఎంపిడిఓ ఆఫీస్ దగ్గర వికారాబాద్ జిల్లా ఉప సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు భేరి రాంచందర్ యాదవ్ , ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఫారూఖ్ ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఉపసర్పంచ్ లందరూ హాజరు కావాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమం లో శ్రీనివాస్, వెంకటేష్, సత్తయ్య ,ప్రభూ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# రిపబ్లిక్ డే సందర్భంగా యాన్యువల్ స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించిన సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్ యాజమాన్యం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**






కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలోని సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ యాజమాన్యం వారు నిర్వహించిన యాన్యువల్ స్పోర్ట్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ , అడ్వకేట్ లవంగాలఅనిల్ కుమార్, కొండాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ పెరుక రమేష్ పటేల్ , కొండాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు కచ్చావా దీపక్ లు విచ్చేసి ఆటల్లో ప్రతిభ కనబర్చి, గెలిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందనలు తెలియజేశారు. కబడ్డీ, కోకో, రన్నింగ్, మ్యూజికల్ చైర్స్, స్కిప్పింగ్, షాట్ పుట్, పలు ఆటల్లో ప్రతిభ కనబర్చి, బహుమతులను గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ఈ సందర్భంగా విచ్చేసిన పెద్దలు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన పలు సంస్కృతి, నృత్య కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళరాపు లక్ష్మణ్ ని, డైరెక్టర్ భార్గవి ని, ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి ని, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# బి.సి సంక్షేమ సంఘం జిల్లా న్యాయ సలహాదారునిగా మండల పరశురాములు

**వరంగల్, అక్షిత బ్యూరో**



బి.సి సంక్షేమ సంఘం వరంగల్ న్యాయ సలహా దారునిగా మండల పరశరాములును నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు అప్పరాజు రాజు ఉత్తర్వులు జారీ చేసారు. గత నాలుగు దశబ్దాలుగా మండల పరశరాములు వివిధ వేదికల ద్వారా అట్టడుగు వర్గాలకు సామాజికంగా ఎనలేని సేవలను అందిస్తున్నాడని వారి అపార అనుభవం బి.సి సంక్షేమ సంఘానికి పూర్తిస్థాయిలో అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని అన్నారు. తన నియామకానికీ సహకరించీన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ%శీ% అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సలహాదారు డా తాళ్ల రవి, రాష్ట్ర అధ్యక్షుడు బైరీ రవి కృష్ణ లకు మండల పరశు రాములు కృతజ్ఞతలు తెలిపారు.

# శేరి సతీష్ రెడ్డిని కలిసిన భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

**కూకట్ పల్లి , అక్షిత ప్రతినిధి:**



కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డిని కె పి హెచ్ బీ కాలనీ బాలాజీ ఎన్క్లేవ్ లో విజయ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్మికుల కష్టసుఖాలు తెలుసుకున్నారు. కార్మిక నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు కొన్ని సమస్యలు ఉన్నాయని నిర్మాణ సమయంలో కార్మికులు ప్రాణాలు కోల్పోతే వారిని పట్టించుకునే వారే లేరని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్మికుల సమస్యలు తీర్చాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలకు పరిష్కారం చూపుతామని శేరి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కే రవి, ఉపాధ్యక్షుడు యన్ శ్రీను, మరో ఉపాధ్యక్షుడు బి బాలాజీ, సెక్రటరీ కే పరశురాం, జాయింట్ సెక్రటరీ కే ఆది బాబు, కే శేఖర్, కోశాధికారి జి గోపి, ఏ దుర్గారావు, కే వెంకటేశ్వరరావు, జి అనిల్, వై మోహన్, యస్ వెంకటేశ్వర్లు,పి కుమార్,బి. శంకర్, తో పాటు భవన కార్మికులు పాల్గొన్నారు.

# ఎల్ . బి స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ కన్వీనర్ల సమావేశం సక్సెస్... టి.పి.సి.సి జనరల్ సెక్రెటరీ.. జెరిపేటి జైపాల్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలోజాతీయ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు తెలంగాణాలో అత్యధిక ఎంపీల విజయం కోసం ఎల్. బి స్టేడియంలో నిర్వహించిన బూత్ లెవెల్ కన్వీనర్ ల శిక్షణా శిబిరం సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వారిని ఉద్దేశిస్తూ బూత్ లెవెల్ ఏజెంట్ల కి దిశానిర్దేశం చేశారు. నేటి రాజకీయ పరిస్థితుల్లో లో ప్రతీ ఓటు కీలకమే దాని కోసం ప్రతీ బూత్ లెవెల్ కన్వీనర్లు అంకిత భావంతో పని చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కీ దేశ వ్యాప్తంగా రాహూల్ గాంధీ రెండో విడత పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీ కీ పూర్వ వైభవం రావడం ఖాయమని రాహూల్ గాంధీ ని పరిణితి చెందిన నాయకులు గా గుర్తించిన ప్రజలు ప్రధాన మంత్రి గా అయన కు పట్టం కట్టడం ఇక లాంఛనమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రతీ ఒక్కరూ అభివృద్ధి పథంలో లో ఉంటారని దానికోసం అహర్నిశలు శ్రమించి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సేవలు అభినందనీయమని వారి విశేషమైన కృషి తో ఈ రోజు తెలంగాణాలో ప్రభుత్వం ఏర్పడిందని కాబట్టి వారి సంక్షేమం కోసం కూడా కాంగ్రెస్ అధిష్టానం దృష్టి పెట్టీ వారికి అండదండలు అందిస్తుందని ఈ సంధర్భంగా అయన అన్నారు. టి.పి.సి.సి జనరల్ సెక్రెటరీ జరిపెట్ జైపాల్ మాట్లాడుతూ ప్రతీ పది సంవత్సరాల కి ప్రభుత్వం మారే ఆనవాయితీని ప్రజలు పాటిస్తున్నారు ఈసారి ఆ అవకాశం కాంగ్రెస్ పార్టీ కే అని అందుకోసం పార్టీ శ్రేణులు కంకణ బద్దులై పని చేయాలని పిలుపు నిచ్చారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం నుండి బూత్ లెవెల్ కన్వీనర్లు, కాంగ్రెస్ నాయకులు , రాజేందర్, జావీద్ బాయ్. పాల్గొన్నారు.



# సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు...



**-బిఆర్ఎస్ నేత. కౌన్సిలర్. శంభీపూర్ క్రిష్ణ..**

**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

దుందిగల్ పురపాలక పరిధి మల్లంపేట్ లోని 26వ వార్డు కేవిఆర్ వ్యాలీలో రూ.52 లక్షల వ్యయంతో గురువారం. నూతనంగా నిర్మిస్తున్న సీసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా. మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. అనంతరం వార్డులోని ప్రజా సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ జీతయ్య, ఎక్స్ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, నాయకులు ఇంద్రసేనా, శ్రీశైలం యాదవ్, మల్లేష్ యాదవ్ నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...



# ఇచ్చిన్న మాటకు కట్టుబడి ముదిరాజుల డిమాండ్ నెరవేర్చాలి

## తుపాకుల బాల్ రంగం ముదిరాజ్

**చిన్నకోదూర్ జనవరి 25 అక్షిత న్యూస్**



ముదిరాజులను విమర్శించి పట్టించుకోకుండా చిన్నచూపు చూసిన ప్రభుత్వం ఏది నిలబడదని అది కూలిపోతుందని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు తుపాకుల బాల్ రంగం ముదిరాజ్ అన్నారు. గురువారం చిన్నకోదూర్ లోని పెద్దమ్మ ముదిరాజ్ ఫంక్షన్ హాల్లో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు మేడికాయల వెంకటేశం అధ్యక్షతన జరిగి ముదిరాజ్ మండల సమావేశంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ గారు మాట్లాడుతూ ముదిరాజులు బి.సి "ఏ" కోసం ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నారని రాజకీయ పార్టీలు ముదిరాజుల డిమాండ్ నెరవేరుస్తామని నమ్మపలికి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి ముదిరాజులను పట్టించుకోకుంట్టే ఓట్ల ద్వార బుద్ధి చెప్పి ఆ ప్రభుత్వం నిల్వకుండా కాలగర్భంలో కలిపామని ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలో ముదిరాజుల డిమాండ్ నెరవేరుస్తామని అనేక సమావేశంలో ప్రస్తావిస్తూ కాంగ్రేస్ పార్టీ ఎన్నికల మెనిపెస్టోలో ముదిరాజుల అంశాన్ని పొందుపర్చారని ఆ విషయం ఎక్కువ రోజులు ఆలస్యం చెయ్యకుండా త్వరగా ముదిరాజుల సమస్యలను పరిగణనలోకి తీసుకొని ముదిరాజులను బి.సి "ఏ" చేర్చి న్యాయం చేయలని లేకుంటే పార్లమెంట్ ఎన్నికల్లో ముదిరాజుల ఆగ్రహానికి గురి కావల్సివస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్యాల కిషన్ ముదిరాజ్, మాజీ అధ్యక్షుడు దూలం ముత్యం, స్థానిక అధ్యక్షులు చింతకింది ప్రభాకర్, కొత్త శంకర్, దొంతురబోయిన శ్రీనివాస్, మాటిండ్ల కిషన్, నిమ్మల వెంకటేశం, యాట చెందు, పాల్గొన్నారు.

# విద్యార్థులచే ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం




**చేర్యాల,జనవరి 25 అక్షిత ప్రతినిధి:**

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం చేర్యాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్ఎస్ ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులచే జాతీయ ఓటరు ప్రతిజ్ఞ తో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి. సర్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ఓటు అనేది ఒక ఆయధం. 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు గా నమోదు చేయించు కొని, ఎన్నికల సమయంలో ఓటు హక్కు ను వినియోగించుకుంటేనే ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరుగుదల ఉంటుందని అన్నారు. కావున ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు ను సద్వినియోగం చేసుకొని సరైన నాయకుడిని ఎన్నుకున్నపుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర సీనియర్ ఉపాధ్యాయులు ఏ వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయులు పరశురాములు, విద్యాసాగర్, రవి, కె స్వప్న, శ్యాంసుందర్, స్వప్న, చంద్రమోహన్, అనూష, సంపత్, రేవతి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# నకరికల్లు ను ఆదర్శ నియోజకవర్గంగా మార్చడమే నా లక్ష్యం: ఎమ్మెల్యే వీరేశం

**అక్షిత, చిట్యాల**

నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేసి నియోజకవర్గ%శీ% మొత్తాన్ని ఆదర్శ నియోజకవర్గంగా చేయడమే తన లక్ష్యమని నకరికల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం చిట్యాల మండలంలోని పేరే పల్లి, బోంగొని చెరువు గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. మండలంలోని పెరపల్లి గ్రామంలో 10 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం బొంగోనిచెర్వు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న అండర్ డ్రైనేజీ పనులకు మరియు 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ బిల్డింగ్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలల్లో రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. గ్రామలల్లో సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆయన కోరారు. ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తి లేదని నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ప్రగతి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. గ్రామాలాల్లో పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునీత, జడ్పిటిసి సుంకరి ధనమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, పేరే పల్లి సర్పంచ్ అంతటి వెంకటేష్, బొంగోని చెరువు సర్పంచ్ సామిడి మోహన్ రెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు..



# అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎం.మహేష్ కుమార్ ఎన్నిక..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శేరిలింగంపల్లి మండలం మియాపూర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ కు సంబందించిన బుధవారం జరిపిన ఎన్నికలలో అధ్యక్షపదవి కి నూతన ప్రెసిడెంట్ గా ఎం.మహేష్ కుమార్ గెలుపొందారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ లో కావాల్సిన మౌలిక వసతుల సదుపాయాలు గురించి తన వంతుగా కృషి చేస్తూ సంబంధించిన ప్రభుత్వాలు అధికారులకు వరకు తీసుకెళ్తానని వీ లైనంత వరకూ ఆపనులు త్వరగా పూర్తి చేయించగలుగుతానని హామీ ఇచ్చారు. ప్రెసిడెంట్ గా గెలిపించినందుకు అంబేద్కర్ నగర్ బస్తి నివాసులకి, అసోసియేషన్ సభ్యులకి ధన్యవాదములు తెలిపారు. పూర్తిగా కార్యవర్గ సభ్యులను త్వరలో ప్రకటిస్తానని ఆయన అన్నారు.

# కె.టి.ఆర్ మర్యాద పూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి బి.ఆర్.ఎస్ నాయకులు గుర్ల తిరుమలేష్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికల సన్నాహక సమావేశాలతో బిజీగా ఉన్న తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని గురువారంరోజున తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఅర్ఎస్ సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్

# రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన

**అక్షిత, చిట్యాల:**

చిట్యాల మండల కేంద్రంలోనీ గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులకు గురువారం చిట్యాల పోలీసులు రోడ్డు భద్రత మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పట్టణ కేంద్రంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై ఇరుగు రవి వాహనదారులకు భద్రతా నియమావళి పై విద్యార్థులు రోడ్డు నియమాలు పాటించకపోతే జరిగే ప్రమాదాలు, పాటించాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, ఏవో పోల గోవర్ధన్ వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము తదితరులు పాల్గొన్నారు..



# టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలను విజయవంతం చేయండి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ నాంపల్లి లో టీఎస్ యుటిఎఫ్ జిల్లా విస్తృత సమావేశల పోస్టర్ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే సంజీవరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన శాలిగౌరారంలోని సి.ఎం.ఆర్. ఫంక్షన్ హాల్లో జరుగుతున్న జిల్లా కమిటీ విస్తృత సమావేశాలకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని పెండింగ్ బిల్స్ అన్నిటిని క్లియర్ చేయాలని ఉపాధ్యాయుల ప్రమోషన్స్ బదిలీలు చేపట్టాలని 317 జీవోతో స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను తిరిగి వారి సొంత జిల్లాలకు పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పున్న కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి జంపాల అనిల్ కుమార్ కార్యదర్శులు ఎండి సాదిక్, గిరి, కే సతీశ్ ఉపాధ్యాయులు అరుణ, చంద్రకళ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కుటుంబాలకు తాగు నీరు అందించాలి

## -సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్

**చేర్యాల,జనవరి 25 అక్షిత ప్రతినిధి:**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కుటుంబాలకు త్రాగు నీటి సరఫరా చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ డిమాండ్ చేశారు. గురువారం చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులతో కలిసి గ్రామపంచాయతీ కార్యదర్శి పులి బాలయ్య కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసముంటున్న కాలనీవాసులకు గత కొన్నాళు ్లగా మిషన్ భగీరథ నీరు సక్రమంగా రాక చుట్టు ప్రక్కల వ్యవసాయ బోరు పంపుల వద్ద నీరు తెచ్చుకుంటూ తాగునీటి సమస్యతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కాలనీవాసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే గ్రామపంచాయతీ వాగు నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాలనీ వాసులు అనుముల చంద్రకళ, తుంగ సౌజన్య, వేముల కళావతి, బోయిని పోచవ్వ, తుంగ సుశీల, జనగాం నిర్మల, సూరబోయిన పద్మ, శనిగరం రమ, జంగిటి జ్యోతి, మల్లం శారద, ఎండీ జరీనా, వేముల కనకయ్య, మల్లం కనకయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## యు ఎన్ ఎస్ ఐ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రె మధు, ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల లో విద్యార్థులకు వ్యాసారచన పోటీలు..

**చిన్నకోడూర్ జనవరి 25 అక్షిత న్యూస్ :**

మండల పరిధిలోని రాముని పట్ల గ్రామంలో యు ఎన్ ఎస్ ఐ ఆధ్వర్యంలో కర్రె మధు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని విద్యార్థుల కు వ్యాసారచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుండాలని కోరారు. రానున్న రోజులలో బాగా చదువుకొని ఉన్నత శిఖారలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యు ఎన్ ఎస్ ఐ నాయకులు సిహెచ్ కార్తీక్, హెచ్ఎం రాజశ్రీ , ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ యువత క్రీడల్లో ముందుండాలి...!

## లక్ష్మాపూర్ క్రికెట్ టోర్నమెంట్లో జనగామ ప్రథమ స్థానము...

## లక్ష్మాపూర్ ద్వితీయ స్థానం...

## బహుమతులు అందించిన నూకలబాల్ రెడ్డి, నూకల మహేష్ రెడ్డి...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి వచ్చిన సందర్భంగా, నూకల బాల్ రెడ్డి, నూకల మహేష్ రెడ్డిలు విచ్చేసి ఫైనల్ మ్యాచ్లో గెలిచిన జనగామ టీంకు, జనగామ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల బాల్ రెడ్డి మొదటి బహుమతి అందించారు, లక్ష్మాపురం టీంకు రెండవ బహుమతి నూకల మహేష్ రెడ్డి అందించారు, అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో గ్రామీణ యువత చదువుతోపాటు క్రీడల వైపు ఆసక్తిగా చూస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా ముందుకు పోవాలన్నారు. ప్రతి సంవత్సరము లక్ష్మాపూర్ గ్రామంలో క్రికెట్ క్రీడలతో పాటు మరిన్ని గేమ్స్ కబడ్డీ, వాలీబాల్, కోకో, లాంటివి కూడా వచ్చే సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపురం ప్రజలు ఇమ్మడి లోకేష్, నూకల రాజిరెడ్డి ,ఇమ్మడి నవీన్, నూకల మధుసూదన్ రెడ్డి, నూకల వివేక్, లక్ష్మాపురం గ్రామ ప్రజలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే ప్రతి కార్యకర్త గెలుపుకై అహర్నిశలు కృషి చేస్తా: ఎమ్మెల్యే వీరేశం

**అక్షిత, చిట్యాల**




పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్త గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానని నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు సింగిల్ విండో నూతన చైర్మన్ గా ఏనుగు రఘుమారెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియెజకవర్గంలో నా గెలుపు తర్వాత మొదటి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొనడం చాల సంతోషంగా ఉందనీఅతి చిన్న వయసులోనే చైర్మన్ గా భాధ్యతలు స్వీకరించిన రఘుమా రెడ్డి సింగిల్ విండో అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు.ప్రజలకు సేవ చేస్తే రాజకీయ జీవితంలో ప్రజలే మనకు పట్టాభిషేకం కడుతారనీఅది గమనించి ప్రజాప్రతినిధులు మసులుకోవాలన్నారు. నా గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలను కళ్ళల్లో పెట్టుకొని కాపాడుకుంటానన్నారు.

# నేరాలు అదుపు కోసం సిసి కెమెరాల ఏర్పాటు తప్పనిసరి... ఎమ్మెల్యే గాంధీ

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను పూర్తిస్థాయిలో అదుపు చేయవచ్చని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ లో కాలనీ అసోసియేషన్ వారి ఆద్వర్యంలో రూ. 2 లక్షల 80 వేల రూపాయల అంచనా వ్యయం తో ఏర్పాటు చేసిన 20 సీసీ కెమెరాలను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడుతాయని , కాలనీ వాసులు ముందుకు రావడం చాలా అభినందనీయమని , శాంతి భద్రతలు కాపాడటానికి పోలీస్ అధికారులు ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటు పై కాలనీ వాసులకు విస్తృత ప్రచారం తో అవగాహన కలిపిస్తున్నారని ,ఒక సీసీ కెమెరా 100 మంది పోలిసుల తో సమానమని, సీసీ కెమెరాల వలన కేస్ ల పరిష్కారం సులువు అవుతుందని, నేర శోధన ,నేర నివారణ కు ఎంతో తోడ్పడతాయి అని ,కావున అన్ని కాలనీ వాసులు ముందుకు వచ్చి తప్పనిసరిగా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీకాంత్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్ల రామకృష్ణ గౌడ్,శర్మ, సంతోష్ రావు ,కాశినాథ్ యాదవ్ మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు నవోదయ కాలనీ ప్రెసిడెంట్ బివి రమణ, వైస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, సెక్రటరీ సిద్దార్థ, గణేష్, లక్ష్మణ్, శివశంకర్, మదన్, శ్రీనివాస్, భార్గవ్, కిషోర్ రెడ్డి, శ్రీకాంత్, పల్లాల్ రాజు, సంతోష్ బిరాడర్, స్వాతి, కళ్యాణి, శ్రీలత, కావ్య, కవిత, వనిత, శివ పార్వతి. కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.